



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 26 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ బుధవారం 2 అక్టోబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-


### మత సంబంధ కట్టడాల కూల్చివేతలు

## సుప్రీం వ్యాఖ్యలు!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**

అత్యాచారం, ఉగ్రవాదం వంటి నేరాల్లో నిందితులైనా కూడా.. దానికీ, ఇంటిపై బుల్డోజర్ కూ సంబంధం లేదని అన్నారు. ప్రార్ధనా మందిరాలు ప్రజా జీవితాలకు అడ్డంకి కాకూడదని మనది సెక్యులర్ దేశం అని.. ఆక్రమణల తొలగింపు, బుడ్లోజర్ తో చర్యలు మతాలతో సంబంధం లేకుండా అందరికీ ఒక్కటేనని తాజాగా సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ప్రజల సురక్షితమే అత్యున్నత అంశమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. అవును రోడ్లు, రైల్వే ట్రాక్లు, నీటివనరులను ఆక్రమించిన ఏ మత సంబంధ కట్టడాలనైనా తొలగించాల్సిందేనని నేరగాళ్ల ఇళ్లపై బుల్డోజర్ చర్యలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ ను విచారించిన సందర్భంగా జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ నేతృత్వంలోని బెంచ్ స్పష్టం చేసింది. ఈ పిటిషన్ పై ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్ తరుపున సొలిసిటర్ జనరల్ తుషార్ మొహతా కోర్టుకు హాజరయ్యారు! ఈ సమయంలో... ఏదైనా నేరంలో ఉండటమే ఓ వ్యక్తి ఇంటిపై బుల్డోజర్ చర్యలు తీసుకోవడానికి ఆధారమా? అని ఆయనను బెంచ్ ప్రశ్నించింది. దీనికి సమాధానంగా స్పందించిన మెహతా... "కచ్చితంగా కాదు" అని అన్నారు. ఇదే సమయంలో... అత్యాచారం, ఉగ్రవాదం

మిగతా 2లో..



### లిక్కర్ షాపు లైసెన్సుల కోసం

# పోటాపోటీ

*ఆంధ్రప్రదేశ్ లో కొత్త మద్యం విధానం ఖరారు అయ్యింది. ఈనెల 12వ తేదీ నుండి ఆంధ్రప్రదేశ్ లో నూతన మద్యం విధానం అమలులోకి రానుంది. ఈరోజే నుండి నూతన మద్యం విధానానికి ఎక్సైజ్ శాఖ తెరలేపింది. ఆంధ్రప్రదేశ్ లో 3,396 కొత్త మద్యం దుకాణాలకు లైసెన్సులు ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దరఖాస్తుల ఆహ్వానించింది. గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వమే మద్యం దుకాణాలు నడపడంతో అంతకాలం మద్యం వ్యాపారం చేస్తున్న వ్యాపారాలు గత ఐదు సంవత్సరాలు సైలెంట్ అయిపోయారు.*

**ఏపీలో కొత్త మద్యం విధానం ప్రకటన**

**11న 3396 షాపుల వేలం**

**12 నుంచి అమ్మకాలు..!**

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఇంతకాలం తర్వాత లిక్కర్ షాపులు ఏర్పాటు చేయడానికి అవకాశం రావడంతో మద్యం వ్యాపారులు పోటీ పడుతున్నారు. చాలాకాలం తర్వాత ప్రైవేట్ వ్యక్తుల

మిగతా 2లో..

### కులతత్వంతో దేశభక్తిని అణిచివేసేందుకు

## కాంగ్రెస్ కుయుక్తులు




**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**

కులాలు, మతాల ప్రాతిపదికన ప్రజల మధ్య విభేదాలు సృష్టించేందుకు కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు చేశారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బాగంగా పల్వాల్ లో నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై ఆరోపణలు గుప్పించారు. కీలకమైన చట్టాలను , అభివృద్ధి ప్రాజెక్టులను అడ్డుకుంటూ, దేశ సంక్షేమం కంటే తన స్వంత ప్రయోజనాలకు ప్రాధాన్యతనిచ్చే పార్టీ కాంగ్రెస్‌ని అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్

మిగతా 2లో..

## హారిస్ వర్సెస్ ట్రంప్

### ఆసక్తికరంగా కొత్త పోల్స్ ఫలితాలు!



**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్ష ఎన్నికల సందడి మొదలైన సమయంలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్, డెమొక్రటిక్ అభ్యర్థి జో బైడెన్ మధ్య ఆసక్తికర పోరు నడిచింది. అయితే... డిబేట్స్ లో బైడెన్ తడబడుతున్నారనే చర్చ తెరపైకి రావడంతో ఆయన స్థానంలో కమలా హారిస్ రంగంలోకి దిగారు. దీంతో అప్పటినుంచి పోరు రసవత్తరంగా మారింది. మొదట్లో వినిపించిన అంచనాల్లో ట్రంప్ కు అనుకూలత ఉందని.. బైడెన్ కాస్త వెనుక బడ్డారని హల్ చల్ చేసేవి! అయితే

మిగతా 2లో..

### కల్తీ జరగలేదని

## సుప్రీంకోర్టు చెప్పలేదు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** తిరుమల లడ్డూ కల్తీపై సుప్రీంకోర్టు విచారణ జరపటం.. ఈ సందర్భంగా చేసిన వ్యాఖ్యలు పెద్ద ఎత్తున చర్చకు తెర తీశాయి. మీడియాలోనూ.. సోషల్ మీడియాలోనూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తొందరపాటుకు గురయ్యారన్న రీతిలో రిపోర్టు అయిన పరిస్థితి. లడ్డూ వ్యవహారంపై ఏపీ సీఎం చంద్రబాబు తొందరపాటును సుప్రీం ప్రశ్నించినట్లుగా పేర్కొనటం తెలిసిందే. అంతేకాదు.. దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచాలంటూ కీలక వ్యాఖ్యలు చేయటంపై వైసీపీ నేతలు తాము చెప్పిందే

మిగతా 2లో..



### లడ్డూ ఇష్యూలో అంతా

# గప్‌చుప్

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ముఖ్యమంత్రి చంద్రబాబు కర్నూలు పర్యటన మీద సర్వత్రా ఆసక్తి కనిపించింది. ఎందుకు అంటే సుప్రీంకోర్టు ఏపీ ప్రభుత్వం మీద తీవ్ర వ్యాఖ్యలు చేసింది. శ్రీవారి లడ్డూల విషయంలో ఎలాంటి ఆధారాలు లేకుండా రాజ్యాంగ బద్ద పదవిలో ఉన్న సీఎం ఎలా మీడియా ముందుకు వచ్చి మాట్లాడుతారు అని పేర్కొంది. దాంతో పాటు ఈ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు చేసిన పలు వ్యాఖ్యలు ఏపీ ప్రభుత్వానికి తీవ్ర ఇబ్బందిని కలిగించాయి. దాంతో సుప్రీంకోర్టు వ్యాఖ్యల తరువాత ఇరవై నాలుగు గంటలు తిరగకుండా చంద్రబాబు కర్నూల్ టూర్ పెట్టుకున్నారు. ఇక సుప్రీంకోర్టు వ్యాఖ్యల తరువాత టీడీపీ నుంచి ఎవరైనా రెస్పాండ్ అవుతారు అని చూసినా ఏమీ జరగలేదు. దాంతో ముఖ్యమంత్రి దీని మీద ఏమైనా

మిగతా 2లో..

## విలీనం దిశగా బీఆర్ఎస్!



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కు ఊహించని షాక్ తగిలింది. కొద్ది రోజుల్లో మహారాష్ట్రలో శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మహారాష్ట్ర రాజకీయాల్లో చోటుచేసుకుంటున్న కీలక పరిణామాలు కెసిఆర్ కు షాక్ ఇచ్చాయి. గతంలో టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్ పార్టీగా మార్చి జాతీయ రాజకీయాలు చేయడానికి రంగంలోకి దిగిన కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం తర్వాత మహారాష్ట్ర పైనే పెద్ద ఎత్తున ఫోకస్ చేసి మహారాష్ట్రలో పార్టీని ఏర్పాటు చేశారు.

**అగమ్యగోచరంగా బీఆర్ఎస్ పరిస్థితి :** అనేకమార్లు మహారాష్ట్రలో బహిరంగ సభలను సైతం నిర్వహించి అక్కడి నేతలను ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. అయితే గత ఎన్నికల ఓటమి తర్వాత కేసీఆర్ జాతీయ రాజకీయాలపై నోరెత్తలేదు. ఇప్పటివరకు జాతీయ

మిగతా 2లో..

## టీడీపీని డామినేట్ చేస్తున్న షర్మిల !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజకీయాల్లో డామినేషన్ అనేది అవసరం. ఒక పార్టీపై మరో పార్టీ పైచేయి సాధించడం కూడా సాధారణ మే. అయితే.. కాంగ్రెస్ పీసీసీ చీఫ్ షర్మిల చేస్తున్న డామినేషన్ రాజకీయాల ముందు.. టీడీపీ నేతలు చేతులు ఎత్తేస్తున్నారు. ఏ విషయంపైనైనా ముందు షర్మిలే జోరుగా స్పందిస్తున్నారు. ఆ తర్వాతే టీడీపీ నాయకులు రియాక్ట్ అవుతున్నారు. ప్రతిపక్షం వైసీపీని కట్టడి చేయడంలోనూ.. ఆ పార్టీ అధినేత జగన్‌ను టార్గెట్ చేయడంలోనూ.. షర్మిల చూపిస్తున్న దూకుడు రోజు రోజుకు పెరుగుతోంది. అత్యంత కీలక విషయాలైన పోలవరం, అమరావతి, వరదలు, గనుల కుంభకోణం, మద్యం కుంభకోణం.. ఇలా అన్న విషయాల్లోనూ.. వైసీపీని టార్గెట్ చేయడంలో షర్మిల దూకుడుగా వ్యవహరిస్తున్నారు. నేరుగా తాడేపల్లి ప్యాలెస్‌ను ఆమె టార్గెట్ చేస్తున్నారు. దీంతో జగన్ ఉక్కిరికి గురవుతున్నారు. సమాధానం చెప్పలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. అయితే

మిగతా 2లో..

### చంద్రబాబు

## పోలవరం ద్రోహి

**కాంక్రీట్ వర్క్ లకే ఎక్కువ కమిషన్ లు అందుకే కాంక్రీట్ పనులు ముందుగా చేపట్టిన చంద్రబాబు**

**తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తోన్న కూటమి ప్రభుత్వం**

**వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాన్ని భరత్ రామ్**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు ద్రోహి చంద్రబాబు నాయుడు అని మాజీ ఎంపీ వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాన్ని భరత్ రామ్ అన్నారు. మంగళవారం రాజమహేంద్రవరం మార్గాన్ని స్టేట్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం నేటి దుస్థితికి కారణం చంద్రబాబు నాయుడే అని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వీర్యం చేయడం తో తెలుగు ప్రజలకు ద్రోహం చేశారని

మిగతా 2లో..

## ప్రభుత్వ ప్రకటనలకే పరిమితం అవుతున్న ఉచిత ఇసుక



### కార్మిక, మధ్యతరగతి ప్రజల్లో తీవ్ర ఆవేదన

**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు నాలుగు నెలలు అవుతున్న నేటికీ ఇసుక సామాన్యుడికి అందని ద్రాక్షగానే ఉండడంతో కార్మిక, మధ్యతరగతి ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతుంది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ఉచిత ఇసుకను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని తద్వారా కార్మికులకు, భవన నిర్మాణ వృత్తుల వారి జీవనోపాధికి డోక ఉండదని అనుకున్న ఆశాజీవులకు పూర్తి నిరాశ మిగిలింది. ఎన్డీఏ ప్రభుత్వం వివిధ శాఖల అధికారులతో అనేక దఫాలుగా చేస్తున్న చర్చలు, విధి విధానాలు

మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## సుప్రీం వ్యాఖ్యలు!

వంటి నేరాల్లో నిందితులైనా కూడా.. దానికీ, ఇంటిపై బుల్డోజర్ కూ సంబంధం లేదని అన్నారు. ఒక్కరోజు ముందు ఇంటి గోడపై నోటీసు అంటించినా పరిగణలోకి తీసుకోమని తెలిపారు. ఇది ముందే జరిగి ఉంటేనే చర్యలు తీసుకొంటామని కోర్టుకు తెలిపారు. ఈ సమయంలో స్పందించిన పిటిషనర్ల తరుపు న్యాయవాది సీయూ సింగ్ వాదిస్తూ... బుల్డోజర్ చర్యలను నేరాలపై పోరాడేందుకు ఉపయోగించకూడదని అభ్యర్థించారు.

## పోటాపోటీ

చేతికి మద్యం దుకాణాల లైసెన్సులు వస్తుండడంతో లిక్కర్ షాపుల లైసెన్స్ కోసం పోటీ చాలా ఎక్కువగా ఉంది. ఎక్కువగా అధికార పార్టీ నాయకులు మద్యం దుకాణాల లైసెన్సులు దక్కించుకోవడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. దానికి తోడు ఒకే వ్యక్తి ఎన్ని లైసెన్స్ లకు అయినా దరఖాస్తు చేసుకోవచ్చు అని ఎక్సైజ్ శాఖ అధికారి స్పష్టం చేయడంతో పలుకుబడి కలిగిన అధికార పార్టీ నాయకుల ఆశీస్సులతో పలువురు మద్యం వ్యాపారులు లిక్కర్ షాప్ లైసెన్సులు దక్కించుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వం లో దిక్కుమాలిన చీప్ లిక్కర్ తాగి ఆరోగ్యం పాడుచేస్తున్న మందుబాబులు ఇప్పుడు బ్రాండెడ్ మద్యం సేవించడానికి తాహతహలాడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ లో మద్యం వ్యాపారం జోరుగా ఉంటుందని పసిగట్టిన వ్యాపారులు లిక్కర్ షాప్ ల లైసెన్సులు దక్కించుకోవడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. కొన్ని జిల్లాలలో లిక్కర్ వ్యాపారులు రాజీ అయ్యి సిండికేట్ గా మొత్తం షాపు లైసెన్సులు దక్కించుకోవాలని ప్రయత్నిస్తున్నారని వైసీపీ నాయకులు అప్పుడే ఆరోపణలు చేస్తున్నారు మరోవైపు లైసెన్సులు దక్కించుకున్న వ్యాపారాలు అందరూ కలిసికట్టుగా ఒక సిండికేట్ ఏర్పాటు చేసుకోవాలని ఇప్పటినుండి చర్చలు మొదలు పెట్టారని వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. అయితే. లిక్కర్ షాప్ లైసెన్స్ లు దక్కవని అక్కసుతో ఇప్పటి నుండే మాపైన బురద చల్లడానికి వైసీపీ నాయకులు ప్రయత్నిస్తున్నారని అధికార పార్టీ నాయకులు మండిపడుతున్నారు. మొత్తం మీద ఆంధ్రప్రదేశ్ లో నూతన మద్యం విధానం అమలులోకి వస్తుండటంతో లిక్కర్ షాప్ లైసెన్స్ లకు భలే డిమాండ్ ఏర్పడింది. దానికి తోడు లిక్కర్ షాప్ లైసెన్స్ ఫీజులు నాలుగు విడతల్లో చెల్లించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించడం కూడా ఇప్పుడు ఈ పోటీ ఎక్కువ అయ్యింది.

ఏపీలో కొత్త మద్యం విధానం ప్రకటన-11న 3396 షాపుల వేలం-12 నుంచి అమ్మకాలు..!

ఏపీలో గత వైసీపీ ప్రభుత్వం సొంతంగా నడిపిన మద్యం షాపుల స్థానంలో 3396 రిటైల్ మద్యం షాపుల్ని వేలం ద్వారా ప్రైవేటు వ్యక్తుల ద్వారా నడిపించేందుకు కూటమి సర్కార్ సిద్ధమైంది. ఈ మేరకు కొత్త ఎక్సైజ్ విధానంలో ఐదు జీవోల్ని జారీ చేసింది. వీటిలో మద్యం షాపుల వేలం, లైసెన్స్ ఫీజులు, ప్రీమియర్ స్టోర్స్ ఇలా ప్రతీ అంశంపైనా క్లారిటీ ఇచ్చింది. ఈ నెల 12 నుంచి కొత్త మద్యం షాపులు అందుబాటులోకి తెచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. "ముంబై నటి కాదంబరీ జెత్వానీ వేధింపుల కేసుపై మహిళా కమీషన్ షాకింగ్ రియాక్షన్! " ఏపీలో కొత్తగా అమల్లోకి రానున్న ఎక్సైజ్ విధానం ప్రకారం రాష్ట్రంలో మద్యం షాపుల్ని వేలం ద్వారా ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తారు. రాష్ట్రంలో ప్రాంతాల్ని జనాభా ఆధారంగా నాలుగు స్లాబుల్లో విభజించి లైసెన్స్ ఫీజులు నిర్ణయించారు. తొలి ఏడాది మాత్రం 10 వేల లోపు జనాభా ఉంటే 50 లక్షల లైసెన్స్ ఫీజుగా చెల్లించాలి. 5 లక్షల కంటే ఎక్కువ జనాభా ఉంటే 85 లక్షలు చెల్లించాలి. రెండో ఏడాది నుంచి వీటిని 10 శాతం చొప్పున పెంచుతారు. రిటైల్ వ్యాపారం కాబట్టి 20 శాతం మార్జిన్ ఇస్తున్నారు. అలాగే విజయవాడ, విశాఖ, రాజమండ్రి, కాకినాడ, గుంటూరు, నెల్లూరు, కడప, అనంతపురంలో 12 ప్రీమియం స్టోర్లు ఏర్పాటు చేస్తారు. వీటి కోసం ఇవాళ ఉదయం నుంచే ఆన్ లైన్, ఆఫ్ లైన్ లో దరఖాస్తుల ప్రక్రియ మొదలైంది. ఒక వ్యక్తి ఎన్ని అప్లికేషన్లు అయినా పెట్టుకునే అవకాశం ఇచ్చారు. కానీ ఒక్కో అప్లికేషన్ కు రెండు లక్షల నాన్ రిఫండబుల్ మొత్తం చెల్లించాలి. ఇలా 10వతేదీ వరకూ వచ్చిన దరఖాస్తుల్ని పరిశీలించి 11న వేలం పాటలు నిర్వహిస్తారు. ఇందులో అత్యధిక మొత్తానికి పాడుకున్న వారికి లైసెన్స్ లు కేటాయిస్తారు. 12 నుంచి కొత్త రిటైల్ దుకాణాలు అందుబాటులోకి వచ్చేస్తాయి. ఆలోపు పాత విధానం ప్రకారం ఉన్న షాపులు కొనసాగుతాయని ప్రభుత్వం జీవోల్లో పేర్కొంది. ఈసారి 99 రూపాయలకే క్వార్టర్ మద్యం అందించేలా ఎక్సైజ్ పాలసీలో నిబంధన పెట్టారు. అలాగే గీత కార్మికులకు ప్రత్యేక విధానం అమల్లోకి తెస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రెండు, మూడు రోజుల్లో ఈ పాలసీ ప్రకటన రానుంది. దీని ప్రకారం ఆరు గీత కులాలకు 340 దుకాణాలు కేటాయించబోతున్నారు. మరోవైపు తిరుపతిలోని కొన్ని ప్రాంతాల్లో మద్యం దుకాణాలు పెట్టకుండా నిషేధం విధించారు. ఇందులో తిరుపతి రైల్వే స్టేషన్ నుంచి అలిపిరి వరకూ పలు ప్రాంతాలున్నాయి.

## కాంగ్రెస్ కుయుక్తులు

విభజన వ్యూహాలను తిరస్కరించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. హర్యానాలో కాంగ్రెస్ పార్టీని అంతర్గత విభేదాలు పట్టిపీడిస్తున్నాయని మోదీ విమర్శించారు. దళితులు, వెనుకబడిన తరగతులు, సమాజంలోని అణగారిన వర్గాల ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించడంలో వైఫల్యం కారణంగా హస్తం నేతల్లో అసంతృప్తి నెలకొందన్నారు. ఎన్నికల టిక్కెట్ల పంపిణీపై హర్యానాలోని ఇద్దరు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు కుమారి సెల్జా, భూపిందర్ సింగ్ హూడాల మధ్య జరుగుతున్న విభేదాలే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ర్యాలీ సందర్భంగా, మోడీ హర్యానాలో కాంగ్రెస్ పార్టీని పీడిస్తున్న అంతర్గత విభేదాలను కూడా స్పృశించారు.

## హారిస్ వర్సెస్ ట్రంప్

కమలా హారిస్ ఎంట్రీ తర్వాత డెమోక్రటిక్ అభ్యర్థికి అనుకూల ఫలితాలు అనే కథనాలు వెలువడుతున్నాయి. ఈ సమయంలో తాజాగా వెలువడుతున్న పోల్స్ ఈ ఫైట్ మరింత రసవత్తరంగా మారినట్లు చెబుతున్నాయి. తాజాగా వెలువడిన పోల్స్ ప్రకారం ప్రధానమైన స్వింగ్ రాష్ట్రాల్లో కమలా హారిస్ కు డొనాల్డ్ ట్రంప్ దగ్గరగా ఉన్నారని తెలుస్తోంది. వీరిద్దరిమధ్యా స్వల్ప తేడానే కనిపిస్తుందని.. ఈ సారి పోరు నువ్వా నేనా అన్నట్లుగా ఉండే అవకాశం ఉందని.. చాలా మంది అభిప్రాయపడుతున్నట్లు వార్ వన్ సైడ్ కాదని తాజా అంచనాలు చెబుతున్నాయి.

## సుప్రీంకోర్టు చెప్పలేదు

నిజమని పేర్కొనటం తెలిసిందే. ఇదిలా ఉంటే.. ఈ అంశంపై తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ప్రాయశ్చిత్త దీక్షలో ఉన్న ఆయన.. తన దీక్షను విరమించుకోవటానికి వీలుగా తిరుమలకు వెళుతున్న సంగతి తెలిసిందే. బుధవారం ఆయన దీక్ష ముగించి.. స్వామివారి దర్శనం చేసుకోనున్న సంగతి తెలిసిందే.ఈ సందర్భంగా మీడియా ఆయన వద్ద సుప్రీంకోర్టు వ్యాఖ్యల్ని ప్రస్తావించగా పవన్ స్పందించారు. కల్తీ జరగలేదని సుప్రీంకోర్టు చెప్పలేదన్న పవన్.. వారి ముందున్న సమాచారం ఆధారంగా మాత్రమే వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. "కల్తీ జరగలేదని న్యాయమూర్తులు చెప్పలేదు కదా? తేదీ విషయంలో మాత్రం కాస్త కన్ఫ్యూజన్ ఉందని అన్నారు. అయితే ప్రసాదం విషయంలో మాత్రమే కాదు.. గడిచిన ఐదేళ్లలో ఇలాంటి ఉల్లంఘనలు చాలానే జరిగాయి. మా ప్రభుత్వం వాటిపై చర్యలు తీసుకుంటుంది" అని పవన్ పేర్కొన్నారు. గడిచిన ఐదారేళు ్లగా ఏదో ఒక అపవిత్రం జరుగుతోందని.. దాదాపు 219 ఆలయాల్ని అపవిత్రం చేశారని.. రామతీర్థంలో రాముడి విగ్రహాన్ని ధ్వంసం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కేవలం ఒక ప్రసాదం కోసం కాదని.. సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు చాలా అవసరమన్న పవన్.. ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు.

## పోలవరం ద్రోహి

అన్నారు. పోలవరం ప్రాజెక్టు డయాఫ్రమ్ వాల్ కు వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో జరుగుతున్న అనర్థాలకు ప్రధాన కారణం చంద్రబాబు అని అన్నారు. కాంక్రీట్ పనులకు ఎక్కువ కమిషన్లు వస్తాయని ముందుగా కాంక్రీట్ పనులు చేపట్టారని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో పునాదుల విషయంలో నిర్లక్ష్యంగా నిర్మించారని విమర్శించారు. స్పిల్ వే నిర్మాణం చేపట్టకుండా కాపర్ డ్యాం నిర్మాణం చేపట్టారని వివరించారు. డయా ఫ్రమ్ వాల్ ముక్కలు కావడానికి చంద్రబాబే కారణం. వరద నీటిని దారి మళ్ళించకుండా ప్రాజెక్టు నిర్మాణం ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. చంద్రబాబు చేసిన తప్పుల వల్ల నిపుణుల కమిటీ వేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. రక్షణ గోడలు నిర్మించకుండా డయాఫ్రం వాల్ ఎందుకు కట్టారని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టుకు ఒక రూపాన్ని తీసుకువచ్చింది జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో జరుగుతున్న వాస్తవాలను రాష్ట్ర ప్రజలందరూ తెలుసుకోవాలని కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను ఈ ప్రభుత్వం దెబ్బతీయాలని చూస్తోందని ధ్వజమెత్తారు. దేవుడుని కూడా రాజకీయాల్లోకి తీసుకువచ్చి వాడుకున్నారని విమర్శించారు.

# కిమ్స్ హాస్పిటల్ ప్రాంగణంలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలోని

# చోరీ కేసును ఛేదించిన పోలీసులు












**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** అమలాపురం కిమ్స్ మెడికల్ కళాశాల ప్రాంగణంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిలో గత నెల 4వ తేదీన చోరీకి పాల్పడి స్వామివారి ఆభరణాలను దొంగలు ఎత్తుకెళ్ళారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు తక్కువ సమయంలోనే ఈ కేసును చేదించి దొంగలను అరెస్టు చేసారు. మంగళవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కార్యాలయంలో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ కిమ్స్ మెడికల్ కళాశాల ప్రాంగణంలోని వెంకటేశ్వరస్వామి గుడిలో పోయిన మొత్తం ఆభరణాలను రికవరీ చేసామన్నారు. 70 లక్షల రూపాయల విలువైన 868 గ్రాముల బంగారు ఆభరణాలు, 8.56 కేజీల వెండి ఆభరణాలు దొంగలను నుండి స్వాధీనం చేసుకున్నారు. కేసును చేదించడంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సిఐలు వీరబాబు, ప్రశాంత్ కుమార్, ఎస్సై శేఖర్ బాబులను ఎస్పీ కృష్ణారావు అభినందించి వారికి రివార్డులు అందజేశారు.అంతేకాక ఈ కేసులో ముద్దాయిలను పట్టుకోవడంలో కీలక పాత్ర వహించిన కానిస్టేబుళ్లు అరిగెల సుభాకర్, బొక్కా దుర్గాప్రసాద్, లంకాడి శ్రీనివాస్, అర్జునరావు, కేతారమణ, హరిబాబు, చిన్న ప్రసాద్ తదితరులు ఎంతో వ్యయప్రయాసల కోర్చి ముద్దాయిలను పట్టుకుని చోరీ సొత్తు రికవరీ చేయడంలో కీలక పాత్ర పోషించినట్లు సమాచారం.

## గప్ చుప్

మాట్లాడుతారు అని అంతా అనుకున్నారు. కానీ చంద్రబాబు చాలా జాగ్రత్తగా మాట్లాడారు. ఆయన కర్నూల్ లో పెన్షన్ల పంపిణీలో పాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పూర్తిగా అభివృద్ధి గురించి ప్రభుత్వ కార్యక్రమాల గురించి మాత్రమే ఆయన మాట్లాడారు. తాను పెన్షన్లు ఎప్పటికపుడు పెంచుతూ పేదలకు న్యాయం చేస్తున్నాను అని ఆయన వివరించారు. ఎన్టీఆర్ హయాంలో ముప్పయి అయిదు రూపాయలు ఉన్న సమాజిక పెన్షన్లు తాను 1995లో సీఎం అయ్యాక డెబ్బై అయిదు రూపాయలకు పెంచాను అని గుర్తు చేశారు. ఆ తరువాత తానే 200 రూపాయలు ఉన్న పెన్షన్లను ఒక్కసారిగా వేయి రూపాయలకు పెంచానని తిరిగి 2019 ఎన్నికల ముందు 2000 రూపాయలకు పెంచాను అని చెప్పారు. ఇపుడు చూస్తే మూడు వేల రూపాయల పెన్షన్ ని నాలుగు వేల రూపాయలకు పెంచాను అని ఆయన చెప్పారు. ఏపీలో ఇరవై లక్షల ఉద్యోగాల సృష్టి జరుగుతోందని పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏపీకి వచ్చేలా చూస్తున్నామని కూడా వెల్లడించారు. ఇక గత ప్రభుత్వం చేసిన పనుల వల్ల ఖజానాకు పది లక్షల కోట్ల రూపాయలు అప్పు మిగిలిందని బాబు చెప్పారు. ఆ అప్పులకు పెద్ద ఎత్తున వడ్డీని కట్టాల్సి వస్తోందని ఆయన వివరించారు. అయినా ఇచ్చిన ఒక్కో హామీని అమలు చేస్తున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఎక్కడా తీవ్ర వ్యాఖ్యలు వైసీపీ మీద చేయలేదు గత ప్రభుత్వం అని మాత్రమే అంటూ వచ్చారు. అదే సమయంలో జగన్ పేరుని ప్రస్తావించలేదు, ఆయన తాను చేమి చేశాను, ఏమి చేయబోతాను అని మాత్రమే చెప్పారు. అదే సమయంలో ఆయన ఎక్కడా లడ్డూ గురించి కానీ శ్రీవారి ప్రసాదం గురించి ప్రస్తావించలేదు. ఆ అంశం మాట్లాడకూడదని ఒట్టు పెట్టుకున్నట్లుగానే మాట్లాడారు. దాంతో చంద్రబాబు ఈ విషయంలో చాలా అలెర్ట్ అయి వ్యవహరిస్తున్నారు అని అంటున్నారు. దేవుళ్ళను రాజకీయాల్లోకి ఎందుకు తీసుకుని వస్తున్నారు అన్న సుప్రీంకోర్టు వ్యాఖ్యల ప్రభావమా లేక ఈ నెల 3న సుప్రీం కోర్టులో తీర్పు ఉంది కాబట్టి దాని గురించి వేచి ఉండడమా అన్నది తెలియదు కానీ మొత్తానికి బాబు మాత్రం లడ్డూ ఇష్యూ గురించి అసలు మాట్లాడలేదు. ఇది రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యానికి గురి చేసిన విషయమే. అయితే ఈ విషయంలో టీడీపీ ఇక మీదట పెద్దగా స్పందించకూడదు అని నిర్ణయం తీసుకుంది అని కూడా అంటున్నారు. సుప్రీం కోర్టు తీర్పు ఏ విధంగా ఆ మీదట ఏ రకమైన విచారణ జరిగినా కూడా ఆ అంశం టీటీడీకి మాత్రమే పరిమితం చేసేలా ప్రభుత్వ వైఖరి ఉంటుంది అని అంటున్నారు. ఏది ఏమైనా చంద్రబాబు చాలా సాఫ్ట్ మోడ్ లో తన ప్రసంగాన్ని సాగించారు. అలాగే ఆయన ఎటువంటి వివాదాస్పద అంశాల జోలికి వెళ్ళకూడదని భావిస్తున్నట్లుగా కనిపిస్తోందని అంటున్నారు.

బీజేపీ పెద్దల మౌనం : ఏపీలో శ్రీవారి లడ్డూ ప్రసాదం ఇష్యూ అన్నది అతి పెద్ద సంచలనంగా మారింది. ఏకంగా ప్రపంచాన్ని కుదిపేసింది. జాతీయ మీడియాకు రోజుల తరబడి బిగ్ కంటెంట్ గా కూడా మారింది. శ్రీవారి లడ్డూ కల్తీ అయింది అని ఏపీకి చెందిన సీఎం చంద్రబాబు చేసిన ప్రకటన భక్తులకు షాకింగ్ గా మరింది. అదే సమయంలో ఏపీలో ఏమి జరుగుతోంది అని హిందూ సంస్థలు కూడా దృష్టి పెట్టాయి. ఉపచారాలలో అపచారాలు జరగడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా రోజుల తరబడి ఈ ఇష్యూ సాగినపుడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పెద్దలు మౌనంగానే ఉన్నారు. శ్రీవారి లడ్డూ ప్రసాదం ఇష్యూ మీద బాబు ప్రకటన చేసిన మీదట కేంద్ర మంత్రి జాతీయ బీజేపీ ప్రెసిడెంట్ జేపీ నడ్డా బాబుతో ఫోన్ లో మాట్లాడారు, వివరాలు అన్నీ ఏపీ సీఎం నుంచి తీసుకున్నట్లుగా ఆయన చెప్పారు. ఆ తరువాత ఈ ఇష్యూ కేంద్ర స్థాయిలో మరింతగా సీరియస్ గా మారి ఏదో జరుగుతుందని అంతా అనుకున్నారు. దానికి తోడు అన్నట్లుగా మాజీ సీఎం వైసీపీ అధినేత వైఎస్ జగన్ ప్రధాని నరేంద్రమోడీకి లేఖ రాశారు సీబీఐ విచారణ జరిపించమని అందులో కోరారు. లడ్డూ ప్రసాదం కల్తీ కాకుండా తిరుమలలో టెస్టింగ్ చేసే మెకానిజం ఉందని మూడు దశలుగా టెస్టింగ్ పాయింట్లను దాటుకుని నెయ్యి వంటశాలకు చేరుతుందని కూడా ఆయన అందులో పేర్కొన్నారు ఇక లడ్డూ ఇష్యూ పీక్స్ కి చేరుకున్న వేళ ప్రధాని మోడీ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఆయన వచ్చిన తరువాత దీని మీద ఫోకస్ పెడతారు అని అనుకున్నారు. కానీ హర్యానా కాశ్మీర్ ఎన్నికల ప్రచారంలోనే ఆయన బిజీ అయ్యారు. ఇక కేంద్రంలో నంబర్ టూగా ఉన్న అమిత్ షా కూడా ఈ విషయం మీద జేపీ నడ్డా నుంచి సమాచారం తెప్పించుకుని ఉంటారని అంటున్నారు. ఆ మీదట చూస్తే కనుక కెంద్ర పెద్దలు అయితే పెద్దగా బయటకు రియాక్ట్ కాలేదు. ఇపుడు సుప్రీంకోర్టు శ్రీవారి లడ్డూల విషయంలో సమగ్ర దర్యాప్తు చేయడానికి ఏమి చేయాలన్న దాని మీద సొలిసిటర్ జనరల్ ని అడిగింది. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో ఏమి చెప్పాలనుకుంటో వెల్లడించాలని కోరింది. మరి శ్రీవారి లడ్డూ ఇష్యూలో కేంద్ర బీజేపీ పెద్దల వైఖరి ఎలా ఉండబోతోంది అన్నది ఈ నెల 3న సుప్రీం కోర్టులో సొలిసిటర్ జనరల్ ఇచ్చే సమాధానం ద్వారా తేటతెల్లం అవుతుంది అని అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోని సిట్ విచారణ జరిగితే వాస్తవాలు బయటకు రావు అని పిటిషనర్లు వాదిస్తున్నారు. ఎందుకంటే సీఎం ముందే లడ్డూలో వాడిన నెయ్యి కల్తీ అని తేల్చేస్తూ ప్రకటన చేశారు. దానిని దాటుకుని సిట్ ఏ విధంగా వేరే రకమైన ప్రకటన చేయగలదు అన్న చర్చ కూడా ఉంది. దాంతో తటస్థ దర్యాప్తు సంస్థతో లడ్డూ ప్రసాదం విషయంలో చేసేందుకు కేంద్రం ముందుకు వస్తుందా అన్న చర్చ ఉంది.ఏది జరుగుతుంది. కోర్టు తీర్పు ఏ విధంగా ఇస్తుంది అన్నది ఈ నెల 3న తేలనుంది.

**లోకేశ్ గ్రేట్ ఎస్కేప్ :** అధికారంలో లేని వేళలో పార్టీని పవర్ లోకి తెచ్చేందుకు కిందా మీదా పడిన ముఖ్య నేతల్లో నారా లోకేశ్ ముందుంటారు. అధికారంలో లేని వేళలో పార్టీని పవర్ లోకి తెచ్చేందుకు కిందా మీదా పడిన ముఖ్య నేతల్లో నారా లోకేశ్ ముందుంటారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కుమారుడిగా.. ఆయన రాజకీయ వారసుడిగా లోకేశ్ పార్టీలోకి ఎంట్రీ ఇచ్చినా.. ఆరంభంలో ఎదురుదైన ఎదురుదెబ్బలతో అతడు తన తీరును మొత్తంగా మార్చేసుకున్నారని చెప్పాలి. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్లు.. నాటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పటంలో.. అప్పటి ప్రభుత్వ విధానాల్ని ప్రశ్నించటంలో జోరు చూపించిన లోకేశ్.. కూటమి సర్కారులో మాత్రం తన పని తాను అన్నట్లుగా చేసుకుంటూ పోతున్నారు. ప్రభుత్వ వ్యవహారాల్లో నామమాత్రంగా మాత్రమే జోక్యం చేసుకుంటున్న ఆయన.. పార్టీ అంశాల్లో మాత్రం అన్నీ తానై అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. కాకుంటే.. లో ప్రొఫైల్ ప్రదర్శించటం ఆసక్తికరంగా మారింది. నిజానికి ఏపీ వ్యాప్తంగా కూటమి సర్కారులోని ముఖ్యమంత్రి.. ఉప ముఖ్యమంత్రి.. ఎమ్మెల్యేలు..ఎమ్మెల్సీలు.. ఎంపీలతో పోలిస్తే లోకేశ్ మాత్రమే క్రమం తప్పకుండా ప్రజలకు అందుబాటులో ఉంటున్నట్లుగా చెబుతున్నారు. ప్రతి రోజు ఉదయమే రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చే వారి సమస్యలు వినటం.. వారికి తగిన సాయం చేస్తానని మాట ఇవ్వటంతో పాటు.. ఆ విన్నపాలన్ని త్వరగా పరిష్కరించేలా జాగ్రత్తలు తీసుకుంటున్న లోకేశ్.. ఆ అంశాన్ని మీడియాలో హైలెట్ చేసే విషయంలో మాత్రం పెద్దగా ఆసక్తి చూపకపోవటం కనిపిస్తుంది. ఇటీవల విజయవాడకు పోటెత్తిన వరదల వేళలోనూ లోకేశ్ తీరు ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ మొత్తం ఎపిసోడ్ లో చంద్రబాబు హైలెట్ కాగా.. ఆ తర్వాతి స్థానంలో పవన్ కల్యాణ్ నిలిచారు. కానీ.. లోకేశ్ మాత్రం కనిపించలేదు. దీంతో ప్రతిపక్ష నేతలు సైతం లోకేశ్ బాధ్యతతో వ్యవహరించట్లేదంటూ విమర్శలు చేశారు.

## విలీనం దిశగా బీఆర్ఎస్!

రాజకీయాల పైన దృష్టి సారించలేదు. రాష్ట్రంలోనే బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి నేతల పార్టీ రాయింపులతో అగమ్యగోచరంగా తయారైంది. ఈ క్రమంలో తాజాగా మహారాష్ట్రలోని బిఆర్ఎస్ పార్టీలోని నాయకులు శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీలో చేరి బిఆర్ఎస్ పార్టీని విలీనం చేయనున్నారు అన్న వార్తలు పెద్ద ఎత్తున హల్చల్ చేస్తున్నాయి.

అక్టోబర్ 6న ఎన్సీపీలో చేరిక : ఈరోజు మహారాష్ట్ర బి ఆర్ ఎస్ నేతలు ఆయనతో కీలక భేటీ నిర్వహించిన తర్వాత అక్టోబర్ 6వ తేదీన పూణేలో ఎన్సిపి ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో డిఆర్ఎస్ పార్టీ నేతలంతా మూకుమ్మడిగా నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారని అక్కడ బిఆర్ఎస్ పార్టీని విలీనం చేయబోతున్నారని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ఇక ఈ పరిణామం బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కు ఊహించని పరిణామం. తెలంగాణ రాష్ట్రంలో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు దేశ్ కి నేతగా చెప్పుకున్న బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ దేశ రాజకీయాల్లో చక్రం తిప్పాలని భావించారు. ప్రధానంగా బిజెపిని టార్గెట్ చేసి మోడీ సర్కార్ ని గద్దె దించాలని శతవిధాల ప్రయత్నం చేశారు అయితే తెలంగాణ రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఓటమిపాలై గద్దె దిగిన పరిస్థితి వచ్చింది. ఘోర పరాజయం తర్వాత ఆ బాధ నుంచి పూర్తిగా కోలుకోకముందే కేసీఆర్ తనయ కవిత ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో అరెస్టై జైలు పాలు కావడం వంటి పరిణామాల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ మరింత కుదేలైంది. దీంతో కేసీఆర్ ప్రస్తుతం సైలెంట్ గా ఉన్నారు. కేసీఆర్ సైలెంట్ గా ఉండడంతో ఆయా రాష్ట్రాలలో బి ఆర్ ఎస్ వైపు చూసిన వారంతా ఇప్పుడు పక్క చూపులు చూస్తున్నారు.

గులాబీ బాస్ ఏం చేస్తారో : ఈ క్రమంలోనే మహారాష్ట్రలోని బిఆర్ఎస్ పార్టీ నేతలంతా శరత్ పవార్ ఎన్సీపీలో చేరి పార్టీని విలీనం చేయనున్నారు అన్నది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. తెలంగాణ రాష్ట్రం తర్వాత కాస్త కూస్తో పట్టు సాధించిన మహారాష్ట్రలో పార్టీ నేతలు అంతా జంప్ అవుతున్న క్రమంలో బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి పైన, జాతీయ రాజకీయాల పైన గులాబీ బాస్ ఏం చేయబోతున్నారు అన్నది ప్రస్తుతం ఆసక్తిగా మారింది.

## టీడీపీని డామినేట్ చేస్తున్న షర్మిల !

వాస్తవానికి టీడీపీని గమనిస్తే.. కాంగ్రెస్‌ను మించిన నాయకులు, నెటవర్క్ కూడా ఎక్కువగా ఉంది. అనేక మంది ఫైర్ బ్రాండ్ నాయకులు టీడీపీకి ఉన్నారు. కానీ, వారికంటే కూడా షర్మిల సూపర్ సోనిక్ విమానం వేగంతో వైసీపీని, ఆ పార్టీ అధినేతను కూడా లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నారు. అటు మీడియా ముందు.. ఇటు సోషల్ మీడియాలోనూ షర్మిల చేస్తున్న విమర్శలు.. ఘాటుగా ఉంటున్నాయి. అంతేకాదు.. టీడీపీ నేతలకు కూడా రాని ఐడియాలు, విమర్శలు ఆమె చేస్తున్నాయి. గనుల కుంభకోణం వ్యవహారంపైటీడీపీ ప్రభుత్వం విచారణ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయంలో జగన్‌ను నేరుగా టీడీపీ నాయకులు విమర్శించలేదు. కనీసం.. తాడేపల్లి ప్యాలెస్ పాత్ర ఉందని కూడా చెప్పలేకపోయారు. కానీ, షర్మిల ఉతికి ఆరేసింది. తాడేపల్లి ప్యాలెస్ పేరు చెప్పి మరీ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఇలా ఇటీవల కాలంలో అనేక విమర్శలు చేయడం గమనార్హం. దీంతో టీడీపీ నాయకులు తర్వాత మేల్కొన్నారు. అంతేకాదు.. జగన్పై విమర్శలు చేస్తూ.. ముందుగా ఈ విషయాన్ని నీ చెల్లెలే బయట పెట్టింది. అంటూ చెప్పడం కూడా గమనార్హం. సో.. మొత్తంగా చూస్తే.. వైసీపీని టార్గెట్ చేయడంలో టీడీపీని షర్మిల పూర్తిగా డామినేషన్ చేశారని అంటున్నారు పరిశీలకులు.

## పరిమితం అవుతున్న ఉచిత ఇసుక

కాగితాలకే పరిమితం అవుతున్నాయని, ఉచిత ఇసుక పంపిణీలో జరుగుతున్న జాప్యంపై ప్రజలు బహిరంగంగానే ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇల్లు నిర్మించుకునే మధ్యతరగతి ప్రజలకు ఇసుకతో పాటు భవన నిర్మాణ మెటీరియల్స్ ధరలు ఆకాశాన్ని అంటడంతో ఇల్లు నిర్మించుకోవాలని ఆశలపై నీళ్లు చల్లుకుంటున్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఇల్లు నిర్మించుకునే వారికి నాలుగు లక్షల రూపాయల ఆర్థిక సహాయం తమ ఆశలను ఏ మేరకు గొట్టెక్కిస్తాయో? పెరిగిన ధరలతో తమ ఆశయం నెరవేరుతుందా లేక అభాసపాలవుతామా అన్న సందిగ్ధంతో కొట్టుమిట్టులాడుతున్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఉచిత ఇసుకపై మీనా మీసాలు లెక్కించకుండా వెంటనే క్షేత్రస్థాయిలో పంపిణీ చేయాలని, తద్వారా కార్మికులకు జీవనొపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. గ్రామాల్లో ఉచిత ఇసుక కోసం సచివాలయాల చుట్టూ తిరిగి ఆన్లైన్ విధానంతో విసుగుచెందిన ప్రజలు తమ నిర్మాణాలను నిలుపుదల చేయడం, మరికొందరు వరదల కారణంగా పలు కాలువల్లోకి వస్తున్న ఇసుకను అధిక రేట్లకు కొంటూ ఆర్థికంగా కుదేలవుతున్నారు. కాగా ఈ ఇసుక మరికొందరికి జీవనోపాధిని కల్పిస్తుంది. ఏది ఏమైనా ప్రభుత్వం ఉచిత ఇసుకపై సత్వరమే నిర్ణయం తీసుకొని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు జీవనోపాధి కల్పించాలని వేడుకుంటున్నారు.

# ఎడిటర్ వాయిస్

## అసమతుల్యత

'ఎక్కడమ్మా నువ్వు లేనిది?/ ఏమిటీ నువ్ చేయలేనిదీ?వ్యవసాయంలో నువు లేకుంటే/ నోటికాడికి కూడే రాదు/ సమాజ గమనం నువు లేకుంటే గతితప్పి గంగపాలవుతుంది' అంటారు కవి దేవేంద్ర. భూస్వామ్య సమాజం స్త్రీని సొంత ఆస్తిగా, వంటింటికే పరిమితంజేసి, జీతంలేని పనిమనిషిగా చేస్తే పెట్టుబడిదారీ విధానం స్త్రీ ఉనికినే సరుకుగా మార్చింది. దేశ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం పెరగడంతో పాటు వారి 'పని-జీవితం' మధ్య అసమతుల్యత కూడా అంతే వేగంగా పెరుగుతోంది. స్త్రీ పురుషులిద్దరూ ఒకేలాంటి ఉద్యోగం చేస్తున్నా%% ఇంటా బయటా పురుషుని ఉద్యోగానికి, ప్రమోషన్‌కు వున్న ప్రాధాన్యత స్త్రీకి వుండదు. 'ఆర్థిక స్వేచ్ఛ, ఆత్మగౌరవం, స్వంత ఆలోచన, స్వయం నిర్ణయ శక్తి, స్త్రీల ప్రగతికి దోహదం చేస్తాయ'ని యునెస్కో-2002లో ప్రచురించిన 'జెండర్ సెన్సిటివిటీ-ఎ ట్రైనింగ్ మాన్యువల్' నివేదిస్తోంది. కానీ, ఆచరణలో స్త్రీ జీవితం- శ్రమ మధ్య సమతుల్యతలో తీవ్రమైన అంతరం వుంది. ఈ తరం పురుషులు కొందరు ఇంటిపనిలో భార్యకు కొంత సాయం చేసినా, ముఖ్యమైన నిర్ణయాల్లో పురుషులదే పైచేయి. భార్య సంపాదన మీద నియంత్రణ కూడా పురుషులదే. స్త్రీలను పురుషులతో సమానంగా గుర్తించాలని, మానవ సంబంధాలలో మౌలికమైన మార్పులు రావాలని చెబుతూ'లింగభేదం లేకుండా కుటుంబ సభ్యుల మధ్య ఇంటి పనిని సక్రమంగా పంచుకోవడంపై దృష్టి పెట్టండి' అంటారు అక్సోన్ కూల్.భారత్‌లో ఉద్యోగాలు చేసే మహిళల సంఖ్య పెరుగు తోంది. అయితే, పని ప్రదేశంలో ఎంత ఒత్తిడికి గురవుతున్నా, ఇంటి పనిలో ఎలాంటి మినహాయింపు వుండదు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# బాలయోగి అందించిన సేవలు చిరస్మరణీయం

### రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యనిర్వక కార్యదర్శి మరియు పెద్దాపురం నియోజవర్గ పరిశీలకులు బోళ్ళ వెంకటరమణ



రాజోలు విశ్వం వాయిస్ న్యూస్ :-లోక్‌సభ మాజీ స్పీకర్ జీఎంసీ బాలయోగి జయంతి సందర్భంగా రాజోలు నియోజవర్గం దిండి గ్రామంలోని బాలయోగి విగ్రహం కి రాజోలు నియోజకవర్గం శాసనసభ్యులు దేవ వరప్రసాద్ కలిసిపూలమాల వేసిన రాష్ట్ర వాణిజ్య విభాగ కార్య నిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ నివాళులు అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ బాలయోగి అందించిన సేవలు చిరస్మరణీయమని కూటమి నేతలు గుర్తు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ నేత, లోక్‌సభ మాజీ స్పీకర్ జీఎంసీ బాలయోగి జయంతి సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ దళిత నేతగా బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి తొలి దళిత లోక్?సభ స్పీకర్?గా దేశానికి ఆదర్శవంతమైన సేవలు అందించారని ఆయన కొనియాడారు. తెలుగువారి ప్రతిభను, తెలుగుదేశం పార్టీ ప్రతిష్టను చాటిన దివంగత గంటి మోహనచంద్ర బాలయోగి అని తెలిపారు. సామాన్య దళిత రైతు కుటుంబంలో జన్మించి తెలుగుదేశం నేతగా లోక్?సభ స్పీకర్ స్థాయికి ఎదిగి, ఉత్తమమైన రాజకీయాలకు నిదర్శనంగా నిలిచిన నేత బాలయోగి అని కొనియాడారు. బాలయోగి అందించిన సేవలు చిరస్మరణీయమని కూటమి నేతలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముదునూరి చినబాబు రాజు. ఎంపీపీ.కేత శ్రీను గుండు గోగుల పెదకాపు. మలికిపురం మండల పార్టీ అధ్యక్షులు అడబాల యుగంధర్, రాజోలు మండల పార్టీ అధ్యక్షులు గుబ్బల శ్రీనివాస్,రాజోలు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చాగంటి స్వామి,ఎస్సీ సెల్ అధ్యక్షులు గోనుపాటి రాజు,దిండి గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రాజు బి.పద్మ,అడబాల విజయ్ , కడిలి వెంకటరమణ, పెసింగి ఏసు టిడిపి మరియు బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువత సామాజిక దృక్పథాన్ని అలవర్చుకోవాలి

### తొగరు మూర్తి






రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-పట్టణంలో ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ నందు ఈరోజు జాతీయ స్వచ్ఛంద రక్తదానం దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈకార్యక్రమంలో మోడరన్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు మరియు స్వచ్ఛంద రక్తదాతలు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్ తొగర మూర్తి రక్తాతను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి యువత తమ లక్ష్యాలను చేరుకుంటూనే సామాజిక దృక్పథాన అలవర్చుకోవాలని పరులకు సహా యపడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈరోజు జాతీయ రక్తదానం దినోత్సవ సందర్భంగా రక్తదానం చేసిన ప్రతీ ఒక్కరిని అభి నందిస్తున్నానని, ఏరియా ఆసుపత్రి నందు గర్భిణీ స్త్రీలకు, రోడ్డు ప్రమాదాలలో యాక్సి డెంట్లు గురైన వారికి,ఆపరేషన్ అవసరమైన వారికి రక్తం అవసరం ఎంతైనా ఉంటుందని తెలిపారు. మన పట్టణంలో నిఏరియా ఆసుపత్రి నందు గ్రామీణ ప్రాంతాల నుంచి నిరుపేద కుటుంబాల వారు వస్తుంటారని రక్త అవసరమైనప్పుడు రక్తదానంపై అవగాహన లేక భయపడుతూ బ్లడ్ బ్యాంకు ను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. విద్యావంతులైన మీ వంటి యువతీ యువకులు రక్తదానం పై అవగాహన కల్పించి రక్తదానం సేవ మాత్రమే కాదని ప్రతి ఒక్కరు బాధ్యతని తెలియజేయాలని తొగరు మూర్తి వారికి విజ్ఞప్తి చేశారు. మానవత్వంతో రక్తదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్న తొగరు మూర్తిని డాక్టర్ వీరభద్రుడు, డాక్టర్ సునీత,నర్సింగ్ సూపరింటెండెంట్ జయప్రద పలువురు ప్రముఖుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సిహెచ్ వాసు, ప్రభాకర్ శర్మ, ఎన్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ మాణిక్యం విద్యార్థిని విద్యార్థులు, రక్త దాతలుతదితరులు పాల్గొన్నారు.


### మానవత్వం చూపడంలో


# మంత్రి సుభాష్ శభాష్



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆర్యవటం గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు కిడ్నీ సమస్యతో బాధపడుతున్న పుల్లెపు రామ వీర వెంకట సత్యనారాయణ ప్రతి నెల పెన్షన్10,000 రూపాయలు చొప్పున అందే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. అందులోని భాగంగా ఈనెల ఒకటో తారీకు కావున కూటమి సభ్యులు మరియు అధికారుల సమక్షంలో పెన్షన్ అమౌంట్ 10 వెల రూపాయలు ఇవ్వటం జరిగింది. ఈసందర్భంగా పెన్షన్ యుద్ధ ప్రాతిపదికన శాంక్షన్ చేయించినటువంటి వాసంశెట్టి సత్యం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్,ఆర్యవటం కూటమి నాయకులు కార్యకర్తలకు బాధిత కుటుంబం నుండి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము..

## ఆకుపై వాటర్ కలర్స్ తో గాంధీజీ చిత్రం





**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** బాపూజీ గా, జాతి పిత గా భారతావని లో చెరిగిపోని చరిత్రను లిఖించి, భారత దేశ స్వాతంత్ర్యం కోసం తనదైన శైలిలో ఉద్యమాలు చేసి,నడిపించిన శాంతి కాముకునికి నివాళి అర్పించాలని రెండు గంటలు సమయం వెచ్చించి రావి ఆకుపై గాంధీజీ చిత్రాన్ని వాటర్ కలర్స్ ను ఉపయోగించి చిత్రీకరించానని రాయవరం గ్రామానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు ఇండుగమెల్లి సౌదాగర్ తెలియ చేసారు. ఈ సందర్భంగా గ్రామంలో పలువురు చిత్రకారుడు సౌదాగర్ కు అభినందనలు తెలియజేశారు

## శాస్త్ర సాంకేతిక రంగాలలో విద్యార్థులు పురోగమించాలి

### మండల విద్యాశాఖ అధికారి నాగ కుమార్ రావులపాలెం



**విశ్వం వాయిస్ రావులపాలెం** స్థానిక రావుల పాలెం మండలం రావులపాలెం గ్రామంలో 1/10/ 2024 తేదీన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర నందు రావులపాలెం మండల విద్యాశాఖ అధికారి నాగ కుమార్ అధ్యక్షతన రావులపాలెం మండల చెకుముకి టాలెంట్ టెస్ట్ సంబరాలు జరిగినవి. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరాజు మరియు పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ నందం వీర వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ దేశం సర్వతో ముఖాభివృద్ధి సాధించాలంటే శాస్త్ర సాంకేతిక రంగాలలో మనం ముందు ఉండాలని తెలిపారు. నేటి విద్యార్థులే రేపటి సైంటిస్టులు కావాలని కోరారు. ప్రతి విషయం వెనుక ఉన్న సైంటిఫిక్ కోణాన్ని స్పృశించాలని, దానిద్వారా కొత్త విషయం కనుగొనబడుతుందని తెలిపారు. మూఢ , అంధ విశ్వాసాలను విడనాడాలని ఉద్బోధించారు. నందం సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అబ్దుల్ కలాం నీ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. మండల స్థాయి విజేతలను ప్రభుత్వ రంగ పాఠశాలలో ప్రథమ స్థానం పొందిన వారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు రావులపాలెం వారు అలాగే ప్రైవేటు రంగ పాఠశాలలో ప్రథమ స్థానం పొందినవారు డాన్ బోస్కో హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. విజేతలకు సర్టిఫికెట్స్ మేమంటోళ్లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో మండల జనవిజ్ఞాన వేదిక కన్వీనర్ పడాల లింగేశ్వర్ రెడ్డి, సుమన్, బాలాజీ, విజయభాస్కర్ ,వివిధ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఘనంగా ఎమ్మెల్యే చినరాజప్ప పుట్టినరోజు వేడుకలు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** పెద్దాపురం శాసనసభ్యులు, మాజీ ఉప ముఖ్య మంత్రి (హోంశాఖ)నిమ్మకాయల చినరాజప్ప పుట్టినరోజు వేడుకలను అయినవిల్లి మండలం విలస గ్రామంలోని (న్యూ లైఫ్ సెంటర్)కుష్ఠ రోగుల పునరావాస కేంద్రంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు అక్కిశెట్టీ దుర్గారావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. తొలుత కేక్ కట్ చేసి చినరాజప్ప కు ఫోన్ లో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిధి జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు గంగమళ్ళ కాశీ అన్నపూర్ణ, శ్రీనివాస్ పాల్గొని ప్రసంగిస్తూ రాజప్ప అంటే విధేయత విశ్వసనీయతకు ప్రతి రూపమన్నారు ప్రజాసేవలో చేసిన సేవలను పలువురు కొని యాడారు. అనంతరం పునరావాస కేంద్రంలోని రోగులకు దుప్పట్లు, పళ్ళు, రొట్టెలను పంపిణీ చేసి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు కముజు విజయ భాస్కర రావు,గిడ్ల వేంకటేశ్వర రావు,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గనిశెట్టి వేంకటేశ్వర రావు(బాబి మాష్టారు) జనసేన నాయకులు వల్లభరెడ్డి ఫణి బాబు, నల్లా సందీప్, కొప్పిశెట్టి వీరబాబు,అక్కిశెట్టీ గౌతమ్, రుద్రాక్షుల ప్రసాద్,అల్లం అభిషేక్, రుద్రాక్షుల లక్ష్మణ్, అల్లం ప్రవీణ్ కుమార్ రాజప్ప అభిమానులు పాల్గొన్నారు.

### ఏపీ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య కోనసీమ జిల్లా

## కార్యనిర్వాహక అధ్యక్షునిగా విజయాదిత్య శర్మ



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న ఉపద్రుష్ట విజయాదిత్య శర్మ.. ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య కోనసీమ జిల్లా కార్య నిర్వహణ అధ్యక్షులుగా అమలాపురానికి చెందిన ఉపద్రుష్ట విజయాదిత్య శర్మ ను నియమించడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు పొదిలి నారాయణమూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శనం దుర్గబాబు నియామక పత్రం విడుదల చేశారు. ఈ నియామక పత్రాన్ని అమలాపురం పార్ల మెంట్ సభ్యులు, టిడిపి చీఫ్ విప్ గంటి హరీష్ బాలయోగి చేతుల మీదుగా విజయాదిత్య శర్మకు అందజేశారు.

ఈ కార్యక్ర మంలో సాయి, ఆకొండి పవన్, దివాకర్, ఉపద్రుష్ట నాగాదిత్య, కడి యాల శ్రీనివాస్, విక్రమాదిత్య, ఆకెళ్ళ రాజబాబు తదితరులు పాల్గొన్నారు..

### బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు

# సోము వీర్రాజు పర్యటన



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** జాతిపిత మహాత్మా గాంధీ మరియు మన దేశ రెండవ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సం దర్భ ంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు అధ్యక్షతన సమావేశం జరుగుతుంది ఈ సమా వేశానికి ముఖ్యఅ తిథిగా జాతీయ బిజెపి కార్యవర్గ సభ్యులు మాజీ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎక్స్ ఎమ్మెల్సీ సోము వీర్రాజు విచ్చేయు చున్నారు గడియారపు స్తంభం సెంటర్లో ఉన్నటువంటి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేయడం ఉదయం 10 గంటలకు అలాగే మన దేశ రెండవ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి విగ్రహానికి పూలమాల అలంకరణ చేయడం ఉదయం 10:30 కు అలాగే అమలాపురం బస్టాండ్ లో స్వచ్ఛభారత్ కార్యక్రమం 11 గంటలకు మరియు మొక్కలు నాటే కార్యక్రమం ఖాదీ వస్త్రాల కొనుగోలు 12 గంటలకు సభ్యత్వ నమోదు 12 గంటల 30 నిమిషాలు కార్యక్రమాలు ఆయన చేతుల మీదగా జరుగును కావున ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు కార్యకర్తలు మరియు ఎన్డీఏ మిత్రపక్ష నాయకులు హాజరవ్వాలని యాళ్ళ దొరబాబు పిలుపునిచ్చారు

# భాష్యం స్కూల్లో ఘనంగా దసరా ఉత్సవాలు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం భాష్యం స్కూల్ నందు ముందస్తు దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు నవదుర్గల వేషధారలతో, కోలాటాలు, ఆటపాటలతో ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమంలో భాష్యం స్కూల్స్ జోనల్ ఇంచార్జ్ జవ్వాది వెంకట శ్రీనివాస్ మాట్లాడుతూ నవదుర్గల రూపాలు వారి విశిష్టతలను వివరించారు. ఈ కార్యక్రమంలో భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ సిహెచ్ రవి, చాంప్స్ ఇంచార్జ్ కె నాగశ్రి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





### అల్లవరం మండలంలో

# మొదటి రోజు 98 శాతం పింఛన్లు పంపిణీ


### ఎంపిడిఓ కృష్ణ మోహన్



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలంలోని 23 సచివాలయం ల పరిధిలో అక్టోబర్ నెల పింఛన్లు మొదటి రోజు మంగళవారం 98 శాతం పంపిణీ చేయడం జరిగిందని, మొత్తం 9378 పింఛన్లు కు గాను, 9172 పింఛన్లు మొదటి రోజే చేశారు అని ఎంపీడీఓ తెలిపారు.

# జి ఎమ్ సి బాలయోగి కి ఘన నివాళి

### బి జె పి నాయకులు మోకా



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** కోనసీమ ముద్దుబిడ్డ మాజీ లోకసభ స్పీకర్ స్వర్గీయ జి ఎమ్ సి బాలయోగి 73వ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్న బాలయోగి తన యులు అమలాపురం ఎమ్ పి గంటి హరీష్ మాధుర్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం యువమోర్చా జిల్లా అధ్యక్షుడు కొండేటి ఈశ్వర్ గౌడ్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ రోక్కాల సత్తిబాబు ఆర్టిఏ జిల్లా కన్వీనర్ అరిగిరల తేజ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

బుధవారం/ అక్టోబర్/2/2024

04

www.viswamvoice.com


## వ్యవసాయ తెగుళ్ళపై రైతులకు
# అవగాహన కార్యక్రమం

**మాచవరంలో పొలం పిలుస్తుంది... రైతులందరూ తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలి**



**రాయవరం మండలం, విశ్వంవాయిస్ న్యూస్ :** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం ఉదయం మాచవరం మరియు మధ్యాహ్నం నుండి పసలపూడి గ్రామంలో నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి కే ప్రభాకర్ తెలిపారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మరియు వాటి అనుబంధ రంగాలకు సంబంధించి ప్రభుత్వం నుంచి జరుగుతున్నటువంటి పథకాలు మరియు కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. మండలంలో వరి పంట పండిస్తున్న ప్రతి రైతు యొక్క పంట నమోదును పూర్తి చేయడం జరిగినది. పంట నమోదు పూర్తి చేసిన ప్రతి రైతు కూడా ఈ కేవైసీ తప్పనిసరిగా వేయాలని లేనిచో పంట నమోదు పూర్తి కానట్లుగా రైతులు భావించాలని వివరించడం జరిగింది. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు వచ్చే తెగుళ్ల మరియు పురుగుల గురించి వివరిస్తూ వాటి యాజమాన్య నివారణ పద్ధతుల గురించి వివరించడం జరిగింది. పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా వ్యవసాయ దాని అనుబంధ రంగాల ద్వారా రైతులకు అవగాహన కల్పించి రైతులు యొక్క ఆదాయాన్ని పెంచడమే ఈకార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని, రైతులకు శాస్త్ర సాంకేతిక పద్ధతులను వివరిస్తూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించేటట్లు చేసి నికరాదాయం పెంచడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. అదేవిధంగా పశుసంవర్ధక శాఖ డాక్టర్ శ్రావణి మరియు పసలపూడి డాక్టర్ విజయ్ మాట్లాడుతూ పశువులకు వ్యాధులు రాకముందే టీకాలు వేయించుకోవాలని అదేవిధంగా పశువులలో వచ్చే దొమ్మ మరియు పొదుగు వాపు వ్యాధుల



గురించి వివరించడం జరిగినది. మార్కెటింగ్ డిపార్ట్మెంట్ సతీష్ మాట్లాడుతూ వరికి మద్దతు ధర సాధారణ రకానికి క్వింటాకు 2300 రూపాయలని,75 కేజీలు బస్తాకు 1725 కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని రైతులకు తెలియపరిచారు. మాచవరం గ్రామ సర్పంచ్ కత్తుల సీతామహాలక్ష్మి, మాచవరం గ్రామ నాయకులు మేడపాటి అశోక్ రెడ్డి,రెమ్మలపూడి బ్రహ్మ రావు చౌదరి. పసలపూడి గ్రామ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు వెంకన్న బాబు,మాజీ నీటి సంఘ సభ్యులు నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి రైతులు,గ్రామ వ్యవసాయ సహాయకులు సాయిరాం,షారోని పాల్గొన్నారు.



# స్వర్ణాంధ్రలో వృద్ధుల దినోత్సవం

**వృద్ధులసేవలో స్వర్ణాంధ్ర ఆదర్శం**

**వృద్ధులకు దుప్పట్లు, కాస్మెటిక్స్ పండ్లు పంపిణీ**

**వృద్ధులను రోడ్డున పడయొద్దు రాంబాబు వేడుకోలు**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** కన్న తల్లిదండ్రులను ఆదరిం చడం ప్రతి ఒక్కరూ కనీస బాధ్యతగా తీసుకోవాలని ఇండియన్ బ్యాంక్ విశ్రాంత ఉద్యోగుల సంఘం (ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలకు) ఎం మురళీధర్ పిలుపునిచ్చారు. మంగళవారం మధ్యా హ్నం లాలాచెరువులోని స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ ప్రాంగణంలో జరిగిన ప్రపంచ వృద్ధుల దినోత్సవం లో మురళీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ వృద్ధులు వారికి ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ వారి కోసం ఖర్చు పెట్టుకుని చివరి దశలో ఆనందంగా గడపాలని కోరారు.పిల్లల పట్ల అవాజ్యమైన ప్రేమానురాగాలతో సంపాదించిందంతా మరల తిరిగి కుటుంబ సభ్యులకి ఇవ్వాలనుకోవడం సరి కాదని ఆయన అభిప్రాయపడ్డారు. వృద్ధులకు కావలసిన అన్ని సేవలను స్వర్ణాంధ్ర సేవా సంస్థ ఎంతో అంకితభావంతో తీరుస్తుంది అన్నారు.. స్వర్ణాంధ్ర సేవా సంస్థ వృద్ధులు నిరాశ్రయుల కోసం చాలా మంచి సేవలు అందిస్తుందని మురళీధర్ కొనియాడారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర నిర్వాహకులు లైన్ డాక్టర్ గుబ్బల రాంబాబు వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి వృద్ధులకు పంపిణీ చేశారు.100 మంది వృద్ధులకు కావలసిన ఉపకరణాలను చేతి కర్రలు, వీల్ చైర్స్, వాకర్స్ ,దుప్పట్లు,పండ్లు అందించారు.స్వర్ణాంధ్ర సేవా సంస్థ వృద్ధులు అవసరార్థుల కోసం ఉత్తమమైన సేవలు అందిస్తూ అందరు మన్ననలు పొందుతున్న ఆదర్శ సమస్త గా ప్రభుత్వం ఉత్తమ వృద్ధాశ్రమ అవార్డు ఇచ్చిందని రాంబాబు తెలిపారు. అన్నారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ నిర్వహణకు సహకరిస్తున్న నగర ప్రముఖులకు, దాతలకు, సహకరిస్తున్న సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ సిటిజన్స్ ను స్వర్ణాంధ్ర పక్షాన రాంబాబు దుస్సాలువ తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ విశ్రాంత ఉద్యోగులు ఎం.డి.మస్తాన్,పీ భద్ర రావు, వీ.సుబ్రహ్మణ్యం, ఏ.సుబ్బారావు, పి. వెంకట్రావు, పప్పు శర్మ, స్వర్ణాంధ్ర మేనేజర్ హరికృష్ణ, ఇలియాస్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే ఘనత
# కూటమి ప్రభుత్వానిది

**ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొండబాబు**



**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే ఘనత కూటమి ప్రభుత్వానిదే అని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 21 వ డివిజన్ నందు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు పాల్గొన్నారు. ఆ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే ఘనత కూటమి ప్రభుత్వానిదని, ప్రతి నెల ఒకటవ తేదీన ఉదయం ఐదు గంటలకు మొదలై 9 గంటలకు కాకినాడ నియోజకవర్గం నందు 90% పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, రాష్ట్రంలో ఎన్నో ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ కూడా పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ప్రతి నెల ఒకటవ తేదీన లబ్ధిదారులకు పించను పంపిణీ చేయడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో అర్హులైన వారికి నూతన పెన్షన్లు అందించడం కూడా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు తెప్పల రామలింగేశ్వరరావు, బూడి ప్రకాష్, దుర్గాప్రసాద్, ఆయేషా, గొరుసు దుర్గారావు, పసగడుగుల శేషగిరిరావు, అన్వర్, ఇమామ్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల రాత్రి గస్తీ ముమ్మరం

**కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



**కాకినాడసిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** దసరా పండుగను పురస్కరించుకొని కాకినాడ జిల్లాలో రాత్రి గస్తీని ముమ్మరం చేసినట్లు కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. రాత్రి గస్తీకి ప్రత్యేక సిబ్బంది వాహానాలను కేటాయించామన్నారు. పోలీస్ శాఖ ఉచితంగా అందించుచున్న ఎల్హెచ్ఎంఎస్ (లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ ) సేవలను నిరంతరం 24/7 ఉపయోగించు కోవలసినదిగా కోరారు. 3వ తేదీ గురువారం నుండి ప్రారంభం కానున్న దసరా పండగ ఉత్సవాలను పురస్కరించుకొని కాకినాడ జిల్లాలో నేరాల నియంత్రణ కోసం రాత్రులందు గస్తీ, పెట్రోలింగ్, బీట్లను పెంచడం జరిగిందన్నారు.కాకినాడ పట్టణం నందు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక సబ్ ఇన్స్పెక్టర్ రాత్రి గస్తీ మరియు పెట్రోలింగ్ చేయడానికి ఒక పెట్రోలింగ్ వాహనముతో సహా నియమించడం జరిగిందన్నారు. దసరా సెలవులను పురస్కరించుకొని వివిధ ప్రాంతాలకు వెళ్లేవారు,వారి వివరాలు,ఇంటి చిరునామా, దగ్గరలోని పోలీస్ శాఖకు తెలిపిన యెడల పోలీస్ వారు వారి ఇంటికి నిఘా ఏర్పాటు చేస్తారని తెలిపారు. పోలీస్ శాఖ ఉచితంగా అందించుచున్న ఎల్హెచ్ఎంఎస్ (లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) సేవలను నిరంతరం 24/7 ఉపయోగించుకొని రక్షణ పొందవలసిందిగా కోరారు. ఎల్హెచ్ఎంఎస్ సేవలు కావలసిన వారు కాకినాడ పోలీస్ కంట్రోల్ రూమ్ 9494933233, 9490763489 లేదా 112 కు ఫోన్ చేసి ఉచిత సేవలు పొందవచ్చునన్నారు.



## 8వ పే కమిషన్ వేయాలి, రైల్వే పోస్టులు
# భర్తీ చేయాలి

**కార్మిక హక్కుల సాధనలో పోరాటం చేసింది మేమే**

**సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూరు యూనియన్ జనరల్ సెక్రటరీ,ఏ ఐ ఆర్ ఎఫ్**

**కోశాధికారి సిహెచ్ శంకరరావు డిమాండ్**

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రైల్వే కార్మిక పోరాటంలో మజ్దూర్ యూనియన్ కీలక పాత్ర వహిస్తూ వస్తోందని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూరు యూనియన్ జనరల్ సెక్రటరీ, ఏ ఐ ఆర్ ఎఫ్ కోశాధికారి సిహెచ్ శంకరరావు చెప్పారు. 40లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహించే నేషనల్ కౌన్సిల్ జేసీఎమ్ 12మంది సభ్యుల్లో ఒకరిగా, పెన్షన్ స్కిం గురించి ప్రధానితో కల్సి నిర్ణయం తీసుకున్నపుడు పదిమంది సభ్యుల్లో ఒకరైన అయన శంకరరావు మంగళవారం రాజమండ్రి విచ్చేసిన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. సి రాజగోపాలాచారి, లోక్ నాయక్ జయప్రకాష్ నారాయణ్, జార్జి ఫెర్నాండేజ్ నాయకత్వం వహించిన మజ్దూర్ యూనియన్ కోర్టుకి వెళ్లి గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికల్లో కార్మికులకే హక్కులు ఉండాలని సాధించి 2007లో తొలిసారిగా 16 జోన్లలో గెలిచామని,2013లో జరిగిన ఎన్నికల్లో 17జోన్లలో 13చోట్ల ఏకగ్రీవంగా ఎన్నికయ్యామని, నాలుగు జోన్లలో ఒకే ఒక యూనియన్ గా రావడం జరిగిందని ఆయన వివరించారు.1960లో డిఎ కోసం జరిగిన పోరాటంలో 1968లో కనీస వేతనాల డీడ్ బేస్డ్ పోరాటంలో, 1974లో బోనస్ కోసం పోరాటంలో గానీ, 1996లో అందరికీ బోనస్ పోరాటంలో గానీ,2002లో మేస్త్రీ అప్ గ్రేడేషన్ పోరాటంలో గానీ, మజ్దూర్ యూనియన్, ఆల్ ఇండియా రైల్వే ఫెడరేషన్ పోరాటం చేసినట్లు శంకరరావు తెలిపారు.కార్మిక సంఘాల్లో అప్పట్లో కాంగ్రెస్ చీలిక తెచ్చినప్పటికీ పోరాటాలు చేసి కార్మిక హక్కులను సాధించామని ఆయన చెప్పారు.రిస్క్ ఎలవెన్స్, డ్రెస్ ఎలవెన్స్ ,పిల్లలకు చదువులకోసం ఎడ్యుకేషన్ ఎలవెన్స్ సాధించామని చెప్పారు. నో పెన్షన్ స్కీమ్ నుంచి గ్యారంటీడ్ పెన్షన్ సాధించామని, ఇందులో కూడా కొన్ని లోపాలు ఉన్నప్పటికీ ఈ స్కీం ని తీసుకు రావడంలో ముందుగా సఫలమయ్యామని తెలిపారు. ఇందులో 10శాతం కంట్రిబ్యూషన్ వెనక్కి వచ్చేవిధంగా ఆందోళన చేస్తామని అలాగే 25సంవత్సరాలు పూర్తి చేస్తే తప్ప టోటల్ పెన్షన్ లేదనే క్లాజుని తీసేసి 20సంవత్సరాలకు పాత పెన్షన్ విధానంలో మాదిరిగా చేయాలనీ కోరుతున్నామని శంకరరావు చెప్పారు.

## ఎస్సీలకు ఉమ్మడి ఆస్తి, సొసైటీ చెరువులను
# వారికి లేకుండా చేయాలని కుట్ర

**జన సైనికులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందే.. ఎస్సీ ఫిషర్‌మెన్ సొసైటీ చెరువులో జనసైనికులు దొంగతనం**

**హైకోర్టుకి వెళ్లడానికి సిద్ధమన్న బర్రే ఆనంద్‌కుమార్.. అన్ని సొసైటీల్ని కలుపుకుని భారీ ఉద్యమం చేస్తాం**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎస్సీ ఫిషర్‌మెన్ సొసైటీ చెరువులో జనసైనికులు దొంగతనం చేసారని, దాన్ని అడ్డుకుని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోద్కెందని, ఇప్పుడు చెరువులో విషం కలిసి పెద్ద కుట్రకు తెరతీసారని స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు బర్రే ఆనంద్ కుమార్ ఆందోళన వ్యక్తం చేసారు. బాధితుల్కెన ఎస్సీ సొసైటీ సభ్యులకే తిరిగి నోటీసులు పంపుతూ అధికారులు వేధిస్తున్నారని, ఎస్సీలకు ఉమ్మడి ఆస్తి, సొసైటీ చెరువులను వారికి లేకుండా చేయాలని కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఫిషర్‌మెన్ సొసైటీ బాధితులతో కలిసి మాట్లాడారు. ఎస్సీల ఆర్థిక పురోభివృద్ధి కొరకు, ఏర్పాటుచేసిన రాజ్యాంగబద్ధమైన హక్కులను కాలరాయడంలో, ప్రభుత్వాలు మారుతున్నా, కుట్రలు మారడం లేదన్నారు.“సామాజికంగా, ఆర్థికంగా తీవ్ర వెనుకబాటుతనానికి గురికాబడిన ఎస్సీల ఆర్థిక పురోభివృద్ధికి సుమారు 50 ఏళ్ల కితం, దివంగత మంత్రి బత్తిన సుబ్బారావు అప్పటి తూర్పుగోదావరి జిల్లాలో అనేక గ్రామాలలో, ఆయనే స్వయంగా ఫిషర్ మాన్ సొసైటీలను రిజిస్టర్ చేయించి, వారికి ఆయా గ్రామాలలో ఉన్న చెరువులను అప్పగించారని, నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వానికి లీజులు చెల్లిస్తూ ఈ చెరువులనే, ఎస్సీలకు ఉమ్మడి ఆస్థిగా భావించి జీవనం సాగిస్తున్నారని తెలిపారు. అయితే ఈ చెరువులు, ఎస్సీలకు లేకుండా చేయాలన్న కుట్రతో కోరుకొండ మండలం, నిడిగట్ల గ్రామానికి చెందిన, ఆధిపత్య కులానికి సంబంధించిన జనసేన నాయకులు, ఎస్సీలకు చెందిన చెరువులలో వందల సంఖ్యలో చేపలను, గత కొంతకాలం గా దొంగతనం చేయిస్తున్నారు. అయితే వారం రోజుల కితం ఎస్సీ ఫిషర్మెంట్ సొసైటీ సభ్యులు పహారా కాసి, రెడ్ హ్యాండెడ్‌గా దొంగలను పట్టుకోవడంతో, అక్కడికి వచ్చిన జనసేన పార్టీ నాయకులు, పోలీసులకు వారిని అప్పగించ నివ్వకుండా, బలవంతంగా విడిపించుకు పోవడంతోపాటు, ఇష్టానుసారంగా కుల దూషణకు పాల్పడుతూ చంపుతామంటూ బెదిరించారన్నారు. ఈ విషయంపై కోరుకొండ పోలీస్ స్టేషన్, జిల్లా ఎస్పీ కార్యాలయంలోను ఆధారాలతో సహా ఫిర్యాదు చేయగా విచారణ జరిపి, కేసు నమోదు చేసారన్నారు. కేసు నమోద్కెన తర్వాత మరింత కక్ష సాధింపు ధోరణితో సదరు వ్యక్తులు, ఎస్సీలపై దాడులకు, ఆధిపత్య వర్గాల వారిని పురిగొల్పుతూ, కుల విద్వేషాలను రెచ్చగొడుతూ, బహిరంగ బెదిరింపులకు పాల్పడుతున్నా, పోలీసు వారు ఎలాంటి చర్యలు తీసుకోకుండా, అరెస్టులు చేయకుండా చోద్యం చూస్తూ వస్తున్నారు.దీంతో ఒక అడుగు ముందుకేసి, స్థానికంగా ఎప్పుడూ జరగని విధంగా, ఎస్సీ సొసైటీలకు చెందిన చెరువులో విషం కలిపి, చేపలన్ని చనిపోయే విధంగా చేసారు. పొరపాటున ఆ చేపలను పట్టుకుని తింటే తద్వారా ప్రజలు ప్రాణాలు కోల్పోయే విధంగా కుట్ర చేశారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలో అన్ని సొసైటీలను ఏకం చేసి, భారీ స్థాయిలో ఉద్యమానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, దీని పర్యవసానాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఫిషర్‌మాన్ సొసైటీ ప్రెసిడెంట్ గొంతి లక్ష్మణ్, సభ్యులు కొల్లాటి అబ్బులు, యాళ్ల ఆత్మారావు, వారా పెదశేషు, యడ్ల రాజేష్, కొత్తపల్లి వెంకట్రావు, కందికట్ల చిన్నారావు, కొత్తపల్లి మహేష్‌కుమార్, శ్రీను, ధారా శ్రీను, వారా చిన్నశేషు, యాళ్ల నాని, ధారా భాను, మార్పు శ్రీను, మానేపల్లి తాతారావు, మానేపల్లి జార్జిబెన్ని తదితరులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూముల కుల ధ్రువీకరణ పత్రాల జారీ పై నిబంధనలకు అనుగుణంగా చర్యలు

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** ఇరవై సంవత్సరాలు పైబడిన అసైన్డ్ భూముల ఉచిత హక్కుల కల్పన, కుల ధ్రువీకరణ పత్రాల జారీ అంశాలలో నిబంధనలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషా%తి రెవెన్యూ తాసిల్దార్లు సిబ్బందిని ఆదేశించారు మంగళవారం రాష్ట్ర రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖామాత్యు లు అనగాని సత్య ప్రసాద్ , భూపరిపాలన ముఖ్య కమిషనర్ జి జయలక్ష్మి, రెవెన్యూ ఉన్నతాధికారులు అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అసైన్డ్ భూములపై ఉచిత హక్కులు కల్పన ప్రక్రియ వెరిఫికేషన్ రిజిస్ట్రేషన్ తనిఖీ, భూములకు సంబంధించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలు, కుల ధ్రువీకరణ పత్రాలు జారీ అంశాలపై జిల్లా కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లు డి.ఆర్.ఓలు ఆర్డీవోలతో సమీక్షించి ప్రక్రియపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వెరిఫికేషన్, రిజిస్ట్రేషన్ ప్రక్రియ పై పూర్తిస్థాయిలో విచారణ కొనసాగుతుం దని పెండింగ్ అంశాలపై దృష్టి సారించినట్లు తెలిపారు అనంతరం ఆమె రెవిన్యూ సిబ్బంది నుద్దేశించి మాట్లాడుతూ ప్రతి అంశాన్ని పూర్తి అవగాహనతో చేపట్టి అర్హులందరికీ న్యాయం చేకూర్చాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ అంశాలపై అధికారులతో సమీక్షించి ఉన్నతాధి కా రులు జారీ చేసిన ఉత్త ర్వుల మేరకు ప్రతి అంశంపై దృష్టి సారించి సకాలంలో ప్రక్రియలు పూర్తి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు తాసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులు

- మొదటి బహుమతి సాధించిన ఓడలరేవు హై స్కూల్ విద్యార్థులు
- విద్యార్థులను అభినందించిన పాఠశాల సిబ్బంది



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం అల్లవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళ వారం జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ముందు గా అల్లవరం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్ వెంకటేశ్వర రావు ప్రశ్న పత్రాన్ని విడుదల చేసారు. మండలంలో ఉన్న ఎనిమిది ఉన్నత పాఠశాలలు, రెండు గురుకుల పాఠశాలలు, ఒకటి ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు పరీక్ష రాసారు. ప్రభుత్వ పాఠశాల కేటగిరి లో ఓడలరేవు ఉన్నత పాఠశాల విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాల కేటగిరిలో అమరావతి ఇంగ్లీష్ మీడి యం హైస్కూల్ విద్యార్థులు మొదటి స్థానాన్ని కైవసం చేసుకుని జిల్లా స్థాయి పరీక్షకు ఎంపిక కాబడ్డారు. మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్న ఓడలరేవు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను పాఠశాల సిబ్బంది అభి నందించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మండల ప్రధాన కార్య దర్శి బి ఎన్ శివకుమార్, అధ్యక్షులు కె వి రమణ, మరియు సైన్స్ ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## జక్కంపూడికి 34వ శ్రీ దేవి నవరాత్రి మహోత్సవ ఆహ్వాన పత్రిక



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాపవరం శ్రీ రాజరాజేశ్వరి ఆలయం వద్ద 34వ శ్రీ దేవి నవరాత్రి మహోత్స వాలు శ్రీ దేవి వెంకట మణిసాయి మోటర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యం లో అంగరంగ వైభవంగా నిర్వహించ నున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు నీరు కొండ వర్ధన విజయభాస్కరరావు పచారి వెంకటరమణ నల్లమిల్లి సత్తిబా బు తదితరులు తెలిపారు. మంగళ వారం ఆలయ కమిటీ సభ్యులు వైఎస్ ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులు రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజాను మర్యాదపూర్వకం గా కలిసి, శ్రీ దేవి నవరాత్రి మహో త్సవ ఆహ్వాన పత్రిక అందజేశారు. మూడవ తేదీ గురువారం నుండి 12వ తేదీ శనివారం వరకు నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించ డానికి ఆలయ కమిటీ భారీ సన్నాహాలు చేసిందన్నారు. మూడో తేదీ గురువారం ఉదయం 6-53 నిమిషాలకు నీరు కొండ బాబ్జి దంపతులచే కలశస్థాపన మరియు విశేష కుంకుమార్చన జరుగు తుందన్నారు. 9వ తేదీ బుధవారం అమ్మవారి మూలా నక్షత్రం పర్వదినాన్ని పురస్కరించుకొని సామూహిక సహస్ర కుంకుమార్చన అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందన్నారు. 550 రూపాయలు చెల్లించిన దంప తులకు పూజా సామాగ్రి, తదితర వస్తువులు అందజేయబడతాయన్నారు. అదేరోజు సాయంత్రం చిన్నపిల్లలచే సరస్వతీ పూజ నిర్వహిస్తా మన్నారు. 13వ తేదీ ఆదివారం అమ్మవారి గ్రామోత్సవం, 17వ తేదీ గురువారం భారీ సమారాధనతో శ్రీ దేవి నవరాత్రి మహోత్సవాలు పరిసమాప్తమవుతా యన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకంలో నష్టపోయిన రైతులకు

## న్యాయం జరిగేలా చూస్తాం : కలెక్టర్ ప్రశాంతి



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం నియోజకవర్గం లో ప్రధాన సమస్య సీతానగరం మం డలం, పురుషోత్తపట్నం ఎత్తిపోతల ప్రాజెక్ట్‌కి భూములు ఇచ్చిన పురుషోత్త పట్నం, రామచంద్రపురం వంగలపూడి, నాగంపల్లి, కొండేపూడి గ్రామాల రైతులు డిమాండ్స్ గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన నష్టపోయి న రైతుల సమస్య ఎన్నికల సమ యంలో ప్రస్తుత ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ దృష్టికి రైతులు తీసుకు రావడంతో నష్టపోయిన రైతుల అండ గా నిలబడటానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ ఉప-ముఖ్యమంత్రి కొణిదె ల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించడంతో నష్టపోయిన రైతులకు న్యాయం చేయ డానికి రాజమహేంద్రవరం జిల్లా కలెక్టర్ ప్రశాంతిని రైతుల సమక్షం లోనే ఎమ్మెల్యే బలరామకృష్ణ సంప్రదిం చగా వారు వాటిపై చర్చించి ఖచ్చితం గా న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకు లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉండేశ్వరపురంలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం ఉండేశ్వరపురం గ్రామంలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవం నిర్వహిం చారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో వృద్ధుల పట్ల నిర్లక్ష్యం పెరుగుతుందని కని, పెంచి, కష్టపడి విద్యాబుద్ధులు నేర్పించిన తల్లిదండ్రులను వృద్ధాప్యం లో కొందరు పిల్లలు ఆదరించటం లేదని, ఎన్నో విధాలుగా వృద్ధులు నిర్లక్ష్యానికి గురవుతున్నారని ఈ నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి వృద్ధుల సంరక్షణ కోసం అక్టోబర్ 1న ప్రపంచ వృద్ధుల దినోత్సవం ప్రకటించిందని వైద్య సిబ్బంది పేర్కొన్నారు. ఉపాధి వేటలో యువత నగరాలకు వలస పోతున్నారని ఫలితంగా వృద్ధులైన తల్లిదండ్రులు ఇంటి దగ్గర ఒంటరిగా మిగిలి పోతున్నారని దీనివల్ల వృద్ధులలో మానసిక సమస్యలు తలెత్తుతున్నాయని, ఆ ఒంటరితనాన్ని తీసివేసి వారిని ఆదరించవలసిన బాధ్యత పిల్లలపై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఎం ఎల్ హెచ్ ఓ ఎస్.కె. మౌనిక, ఏఎన్ఎం ఎం.పద్మ, ఆశా వర్కర్ డి.విజయ పాల్గొన్నారు.

### పీస్ ఫర్ ప్యూపిల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో

## గాంధీజీ, శాస్త్రీజీ జయంతి వేడుకలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహాత్మా గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి కార్యక్రమాన్ని స్థానిక చున్నీ లాల్ జాజు మునిసిపల్ స్కూల్లో విద్యార్థులతో పీస్ ఫర్ ప్యూపిల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఘనంగా నిర్వహిం చింది. ఉపాధ్యక్షులు గువ్వల వెంకటేశ్వరరావు స్వాగతం పలుకుతూ భారత దేశం ప్రగతి, ఔన్నత్యం ఉన్నతంగా ఉందన్నారు. అందుకు గాంధీజీ చేసిన త్యాగం, వారి కృషి కారణమన్నారు. వారి వలన మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామన్నారు.గౌరవ కార్యదర్శి దేవత సుధాకర్ విద్యార్థులు దేశాభివృద్ధికి వెన్నెముకగా ఉండాలని,గాంధీజీ, శాస్త్రిజి కార్యదక్షత, శాంతి తత్వం నేర్చుకోవాలని,తల్లి,తండ్రి, గురువులను గౌరవించి ఉన్నత శిఖరాలకు చేరాలని సూచిం చారు. నరవ గోపాలకృష్ణ మాట్లాడుతూ పీస్ ఆర్గనైజేషన్ యువతను ఆదర్శ వంతులు గా చేయడానికి దేశ నాయకుల పుస్తకాలు ముద్రించి విద్యార్థులకు అందచేస్తున్నా మన్నారు. సంస్థ అధ్యక్షులు లంక సత్యనారాయణ మాట్లాడుతూ విషయాలు సంయమనంతో విన్నందుకు, యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోశాధికారి సిరికి నాయుడు, డైరెక్టర్లు కడియాల భద్రరావు, తంగేటి దుర్గా ప్రసాద్, వై.సూరిబాబు, ఎ.గౌరీష్ బాబు, పమిడిపల్లి కోటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మి, స్టాఫ్ నాయుడు, నాగశ్రీదేవి,ఆర్.లక్ష్మీ, పాల్గొన్నారు.ఈసందర్భంగా లాల్ బహదూర్ శాస్త్రి జీవిత చరిత్ర పుస్తకాలు,పెన్నులు విద్యార్థులకు పంపిణీ చేశారు.

## స్కూలు బస్సులు తనిఖీలు చెయ్యండి

- నూతన డిటివో సురేష్‌ను కోరిన గొట్టిముక్కల



**రాజ మహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా రవాణా అధి కారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్. సురేష్‌ను మంగళ వారం జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సభ్యులు గొట్టిముక్కల అనంతరావు రాజమహేంద్రవరంలోని ఆర్టీవో కార్యాలయంలో కలిసి అభినందించారు. ఈ సందర్భం గా జిల్లాలో మోటారు వాహన చట్టం అమలు చేయాలని, వాహనదారులు హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించే విధంగా మరియు విద్యార్థులు ప్రయాణించే స్కూల్, కాలేజ్ బస్సులు, ఆటోలు తనిఖీలు చేపట్టాలని కోరారు. కాలేజీ విద్యార్థులకు మోటారు వాహన చట్టం పై అవగాహన కల్పించాలని కోరారు. పండుగ సీజన్లో ప్రైవేటు రవాణా ఏజెంట్లు వినియోగదారుల నుండి అధిక ధరలు వసూలు చేస్తున్నారని, వాటిని నియంత్రించాలని కోరారు. డిటివో సురేష్ మాట్లాడుతూ జిల్లాలో మోటారు వాహన చట్టం కచ్చితంగా అమలు చేసేందుకు కృషి చేస్తామన్నారు, ఫిర్యాదులు తనదృష్టికి తీసుకువస్తే చర్యలు చేపడతామన్నారు.

# ఒత్తిడితో గుండెపోటు

- అడ్వకేట్ డా.పి.స్వరూపారాణి





**ముషీరబాద్, విశ్వం వాయిస్ న్యూస్:** ఒత్తిడి ఎక్కువైతే గుండె పోటు వచ్చే అవకాశం ఉందని అడ్వకేట్, ఎం.ఎల్.సి భార్య డా.పి.స్వరుపారాణి అన్నారు. సెప్టెంబర్ 29న ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఒత్తిడితో గుండె పోటు అనే అంశంపై ముషీరాబాద్ రెయిన్ బో హోంలో సెమినార్ నిర్వహించారు. బాలికలకు జి.కృష్ణవేణి స్పాన్సర్ చేయగా సి.హెచ్.గోపాలకృష్ణ, పి.స్వరు పారాణి, జ్యోతి రాజా, డా.హిప్నో పద్మా కమలాకర్ 3 నెలలకు విటమిన్ ట్యాబ్లెట్లు, పోషకాహారం, జోక్స్ పుస్త కాలు ఇవ్వడం జరిగింది.ఆమె మాట్లా డుతూ ఒత్తిడి గుండె ఆరోగ్యం పై గణనీయమైన ప్రభావాన్ని చూపుతూ గుండెపోటు వచ్చేలా చేస్తుందన్నారు. ప్రస్తుతం సమస్త రోగాలకు ఇదే కారణమని తెలిపారు. అసలు ఒత్తిడి అనేది ఎక్కడ మొదలవు తుందంటే..? నిద్ర లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ఒత్తిడి మనిషిని నీడలా వెంటా డుతూనే ఉంటుందన్నారు. సిగరెట్లు, ఆహారపు అలవాట్లు,తగ్గిన శారీరక శ్రమ, మద్యపానం, ఒత్తిడి,అధిక వ్యాయామం ఇవన్నీ అనారోగ్యాలకు దోహదం చేస్తాయన్నారు. అధిక రక్తపో టు, రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం, ఊబకాయం, చెడు జీవన శైలి యొక్క దుష్ప్రభావాలు గుండెకు హాని కలిగిస్తాయన్నారు. డా.హిప్నో పద్మా కమలాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారతదేశంలో 7,00,000 కంటే ఎక్కువ మంది వ్యక్తులు ఆకస్మిక గుండె పోటు ఫలితంగా మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజలకు అవ గాహన కోసం ప్రపంచ హృదయ దినోత్సవం 2024 యొక్క థీమ్ "యూజ్ హార్ట్ ఫర్ యాక్షన్" , ప్రపంచవ్యాప్తంగా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి చురుకైన చర్యలను ప్రోత్సహించడంపై దృష్టి సారించిందని తెలిపారు. శరీరాన్ని, మనసు ను రిలాక్స్‌గా ఉంచుకోవడం వల్ల ఆరోగ్య కరమైన జీవితాన్ని గడపవచ్చన్నారు. సంతోషకరమైన జీవితాన్ని కోరుకుంటే మీ హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచు కోవాలన్నారు. ధూమపానం మానే యాలి, ఉప్పు, చక్కెరను తగ్గించాల న్నారు. డబ్బు మోజులో మానవ సం బంధాలు పట్టించుకోవటం లేకపోవడం వల్ల గుండె పోటు వస్తుందన్నారు. 6 గంటల నిద్ర, చురుకుగా ఉండటమే కాకుండా హాయిగా నవ్వాలన్నారు. నవ్వు గుండెను ఆరోగ్యంగా ఉంచు తుందని అందుకే జోక్స్ పుస్తకాలు ఇవ్వడం జరిగిందన్నారు. లయన్ సి.హెచ్.గోపాలకృష్ణ మాట్లాడుతూ మూడేళ్ళ వయసున్న చిన్నారుల దగ్గర నుంచి నూరేళ్ళ వృద్ధుల వరకు అందరూ అన్ని వయసులవాళ్ళు ఒత్తిడి బారీన పడుతూనే ఉన్నారన్నారు. చిన్న తనం నుంచే జంక్ ఫుడ్స్ అధికంగా తీసుకోవడం వల్ల యుక్తవయసులో గుండె పోటు వచ్చే అవకాశం ఉంద న్నారు . పిల్లలు మరియు యువత లో నాళాలలో ఫలకాలు ఏర్పడి,చివరికి అవి మూసుకుపోయి గుండె పోటు వస్తుందన్నారు. అధిక బరువు, టైప్ 2 మధుమేహం మరియు అనేక రకాల ఇతర సమస్యలు టీనేజ్ మరియు మధ్య వయస్కులైన వ్యక్తులలో ఉండవచ్చని, టేస్ట్ లు చేయించుకోవాలి న్నారు. పిల్లలకు ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవాటు చేయాలన్నారు.ప్రపంచ హృదయ దినోత్సవం ప్రతి ఒక్కరూ గుండె వ్యాధులను నివారించడానికి గుండె-ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి చురుకైన చర్యలు తీసుకోవ టానికి రిమైండర్‌గా పని చేస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సి.హెచ్.గోపాల్ కృష్ణ, లయన్ కృష్ణ వేణి, లయన్ జ్యోతి రాజా, రెయిన్ బో హోం హెడ్ సదాలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డు అపవిత్రంపై దీపోత్సవ సంప్రోక్షణ

- 1008 దీపాలతో దీపోత్సవ కార్యక్రమం
- సాయిబాబా ఆలయం వద్ద అనుశ్రీ సత్యనారాయణ దంపతులు విశేష పూజలు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** శ్రీవారి పాదాలతో పునీతమైన పవిత్ర లడ్డు ప్రసాదాన్ని కల్తీ చేసిన ఘనత గత వైకాపా ప్రభుత్వానికి దక్కుతుందని గత ప్రభుత్వంలో జరిగిన తప్పుకు మమ్మల్ని క్షమించాలని దీపోత్సవ సంప్రోక్షణ కార్యక్రమాన్ని రాజమహేంద్రవరం సిటి ఇన్చార్జి అనుశ్రీ సత్యనారాయణ నిర్వహించారు. అమ్మబడి సేవా తరంగణి సంస్థ ఆధ్వర్యంలో ఈ నిరసన దీక్షకు మద్దతుగా శ్రీహరి సంచారం మందిర దివ్య రథం నందు శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస ఉత్సవ మూర్తులను తీసుకు వచ్చి దీపాలంకరణ మహోత్సవం ప్రాయశ్చిత్త నివారణకు శ్రీ వైష్ణవ సాంప్రదాయ దివ్య ప్రబంధాలతో పూజా కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర ఉపముఖ్యమంత్రి తిరుమల లడ్డు అపవిత్రం పై 11 రోజులపాటు చేపట్టిన ప్రాయచిత్త దీక్ష కు సంఘీభావంగాలో ఆయన పిలుపు మేరకు స్థానిక తిలక్ రోడ్డులో గల సాయిబాబా ఆలయం వద్ద అనుశ్రీ సత్యనారాయణ దంపతులు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం 1008 దీపాలతో దీపోత్సవ కార్యక్ర మాన్ని నిర్వహించారు. హిందూ సమాజంలోని ప్రతి ఒక్కరికీ ధర్మనిరతి , చైతన్యం కలగాలని కోరుకుంటూ గతంలో జరిగిన తప్పులకి ప్రాయచిత్తంగా కూటమి ఆధ్వర్యంలో ప్రాయచిత్త దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ దైవిక కార్యక్రమంలో రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ ప్రెసిడెంట్, జనసేన రాజమహేంద్ర వరం సిటీ అధ్యక్షులు వై శ్రీనివాస్, జనసేన వీర మహిళలు గంట స్వరూప, ప్రియ సౌజన్య, పలువురు జనసైనికులు కూటమి సభ్యులు పాల్గొన్నారు.

### జాతీయ టిటి పోటీలకు

## రాజమండ్రి క్రీడాకారులు ఎంపిక



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఈ నెల 5 నుంచి 8వ తేదీ వరకు లడక్ లోని లేహ్ లో జరిగే ఎస్ జే ఎఫ్ ఐ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో జరిగే అండర్ 19 నేషనల్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి పాల్గొనేందుకు రాజమహేంద్ర వరం గౌతమి టేబుల్ టెన్నిస్ అకాడమీ నుండి నలుగురు క్రీడాకారులు అర్హత సాధించారు. గత నెలలో విజయవాడ లో జరిగిన ఎస్ జి ఎఫ్ రాష్ట్ర టేబుల్ టెన్నిస్ పోటీలలో పాల్గొనిటీం గోల్డ్ మెడల్ సాధించి ,వ్యక్తిగత విభాగంలో విజయం సాధించడం ద్వారా జి. నమన్ జైన్, బి. జోషిత్, ఎల్.సాకేత్ లు బాలురు విభాగంలో జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. అకాడమీకు చెందిన మరో క్రీడాకారిణి జి. సిరిపావని కోల్కతాలో జరిగిన సీ ఐ ఎస్ సి ఈ ఆల్ ఇండి యా టేబుల్ టెన్నిస్ పోటీలలో పాల్గొని విజయం సాధించడం ద్వారా లడక్‌లో జరిగే జాతీయ పోటీలలో పాల్గొనే అవకా శాన్ని పొందింది అంతేకాకుండా టీం విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించడానికి కారకు రాలయింది. ఈ క్రీడాకారులను తూర్పుగోదావరి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, ఏపీ టి టి ఏ ఉపాధ్యక్షులు శ్రీ విశ్వనాథం భాస్కరరామ్ అభినందిస్తూ జాతీయ పోటీలలో కూడా పాల్గొని గెలుపే ధ్యేయంగా రాణిం చాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు తన ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.ఈ జి టి టి ఎ అధ్యక్షులు జెవివి అప్పారెడ్డి, అసోసియేషన్ కార్యదర్శి.. కోచ్ వి.టి. వి.సుబ్బా రావు, కోశాధికారి కే.సత్యనారాయణ (భీము),చరణ్ కార్తీక్, జి సురేష్ కుమార్ లు పాలొని క్రీడాకారులను అభినందించారు.

### వరద బాధితులకు

## ఎల్ఐసి విశ్రాంత ఉద్యోగుల సాయం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల వరదల వల్ల ఇబ్బందులు పడుతున్న విజయవాడ రాజరాజేశ్వరి నగర్ ఇబ్రహీంపట్నం మండలంలోని ఫెరీ, కొటికలపూడి గ్రామాలలో ఎల్ఐసి విశ్రాంత ఉద్యోగులు సేవా కార్యక్రమాలు చేశారు. విజయవాడ రాజరాజేశ్వరి నగర్ లోని సుమారు 100 మందికి నిత్యావసర వస్తువులను అందించినట్లు ఎల్ఐసి విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి కె ఎస్ మూర్తి తెలిపారు. అలాగే ఇబ్రహీంపట్నం మండలంలోని కొటికలపూడి గ్రామాలలో 700 కుటుంబా లకు వంట పాత్రలో దుప్పట్లో కంచాలో గ్లాసులు పంపిణీ చేశామని విశ్రాంతి ఉద్యోగుల ఆర్థిక సహకారంతో రెండు లక్షల 50 వేల విలువైన నిత్యవసరాలు వంట పాత్రలు అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో మచిలీపట్నం డివిజన్ ఎల్ఐసి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్ ఇతర కార్యవర్గ సభ్యులు సహకారం అందించినట్లు తెలిపారు విశ్రాంత ఉద్యోగుల సంఘం తరపున డి పద్మశ్రీ వి సూర్యనారాయణ బాపయ్య శర్మలో సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన బాలయోగి

- నిస్వార్థ రాజకీయాలకు ఆయన నిదర్శనం
- జయంతి సందర్భంగా గన్ని కృష్ణ ఆధ్వర్యంలో నివాళులు
- హాజరైన ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు,గోరంట్ల





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అట్టడుగు స్థాయి నుండి అత్యున్నత స్థాయికి ఎదిగిన బాలయోగి ప్రతి నిత్యం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. దివంగత లోక్‌సభ స్పీకర్ జిఎంసి బాలయోగి 73వ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ ఆధ్వర్యంలో కంబాలచెరువు పార్కులో ఉన్న బాలయోగి కాంస్య విగ్రహం వద్ద కార్యక్రమం నిర్వహించారు. గన్ని కృష్ణతో పాటు రాజమహేంద్రవరం సిటి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, ఎపి అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ యర్రా వేణుగోపాల్ రాయుడు, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు,నగర అధ్యక్షుడు రెడ్డి మణి తదితరులు బాలయోగి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యకర్తలకు మిఠాయిలు పంచారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజకీయాలలో ఎన్నాళ్ళు ఉన్నామన్నది ముఖ్యం కాదని, ఉన్న సమయంలో ప్రజలకు ఏ మేరకు మేలు చేశామనేది ముఖ్యమని అన్నారు.బాలయోగి రాజకీయ జీవితంలో ప్రతి క్షణం ప్రజల సంక్షేమం,జిల్లా అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని అన్నారు. విలువలతో కూడిన రాజకీయాలకు ఆయన రోల్ మోడల్ అని,ఎంత ఎదిగిన ఒదగి ఉండే నైజం ఆయన ప్రత్యేకత అని కొనియాడారు. బాలయోగి తనయుడు హరీష్ మాథూర్ అమలాపురం పార్లమెంట్ సభ్యుడు కావడం,అలాగే కోటిపల్లి–నరసాపురం రైల్వేలైన్‌కి కేంద్రం ఆమోద ముద్ర తెలపడం చాలా సంతోషమని అన్నారు. క్రమం తప్పకుండా బాలయోగి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను గన్ని కృష్ణ నిర్వహించడం అభినందనీయమని, బాలయోగితో వారికున్న స్నేహం అలాంటిదని పేర్కొన్నారు. మురికి కూపంగా ఉన్న కంబాలచెరువు పార్కు ప్రక్షాళనకు స్ఫూర్తినిచ్చిన వ్యక్తి బాలయోగి అని,అందుకే బాలయోగి విగ్రహాన్ని పార్కులో ఏర్పాటు చేసినట్లు గన్ని కృష్ణ తెలిపారు. బాలయోగి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ తంగెళ్ళ బాబీ, మాజీ కార్పొరేటర్లు గొర్రెల రమణి,కూరాకుల తులసి, తలారి ఉమాదేవి, కప్పల వెలుగు కుమారి, కోసూరి చండీప్రియ, రాచపల్లి ప్రసాద్, యిన్నమూరి రాంబాబు,చాన్ బాషా, పాలవలస వీరభద్రం, కడలి రామకృష్ణ, కోరుమెల్లి విజయశేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు నిమ్మలపూడి గోవింద్,ఉప్పులూరి జానకిరామయ్య, మరుకుర్తి రవియాదవ్, ఎం.బ్రహ్మయ్య,మళ్ళ వెంకట్రాజు, బుడ్డిగ గోపాలకృష్ణ, కంటిపూడి శ్రీనివాస్,షేక్ సుభాన్, పెనుగొండ రామకృష్ణ, చవ్వాకుల రంగనాథ్, రామినేని మస్తాన్ చౌదరి, సంసాని ప్రసాద్,తలారి భగవాన్,బెజవాడ వెంకటస్వామి, జక్కంపూడి అర్జున్,నల్లం ఆనంద్,చించినాడ తాతాజీ,కాకర్ల సుజనా,వారాది హనుమంతరావు,కెవి శ్రీనివాస్,జామి సత్యనారాయణ, సింహాద్రి కోటిలింగేశ్వరరావు,రాయి అప్పన్న, ఏవివి సత్యనారాయణ,రొక్కం సత్యనారాయణ,ఆడారి లక్ష్మీనారాయణ, దాలిపర్తి వేమన, పిన్నింటి రవిశంకర్,తేతలి రాము, విశ్వనాథరాజు, సూరంపూడి శ్రీహరి, కంచిపాటి గోవింద్, అజ్జరపు రమేష్, వింజమూరు సత్యనారాయణ, సింహాద్రి సతీష్,మెహబూబ్ ఖాన్,వానపల్లి సాయిబాబా,సింహాద్రి లోకేష్, పైలా రాంబాబు, అడ్డగర్ల ఆనంద్,ముత్య సత్తిబాబు,సయ్యద్ అప్సరీ,సయ్యద్ ఫయాజ్,ఈతలపాటి కృష్ణ,లీగల్ సెల్ నాయకులు రాచపల్లి ప్రసాద్, సింగ్ సురేంద్ర,యార్లగడ్డ అశోక్,సాయిబాబా, ధర్మరాజు,పాలవలస బహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## వరద నష్ట పరిహారం అందలేదని ఆందోళన



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి జిల్లా కూనవరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వరద బాధితులకు కొంత మందికి వరద నష్టపరిహారం అందలేదని మహిళలు ఆందోళన చేశారు. ఇటీవల సంభవించిన గోదావరి వరదలకు నష్ట పరిహారం గా ప్రభుత్వం ప్రకటించిన అమౌంట్ తమ ఖాతాలో జమ అవ్వలేదని కూనవరం పంచాయతీకి చెందిన కొందరు మహిళలు ఆందోళనకు దిగారు తాము సర్వం కోల్పోయామని అయిన మాకు వరద నష్టపరిహారం అందలేదని ఆందోళన చేయడంతో వారితో తాసిల్దార్ నాగబాబు మాట్లాడుతూ అందరికి అందుతుందని ఎవరికైతే రాలేదు వారు ఆధార్ నెంబర్ బ్యాంకు అకౌంట్ కి లింక్ చేయించుకొని వారి డీటెయిల్స్ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూనవరం సర్పంచ్ హేమంత్, ఆర్ఐ సత్యనారాయణ తాసిల్దార్ వెంటున్నారు.

## దసరా శరన్నవరాత్రి వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దసరా నవరాత్రి ఉత్సవాల వేడుకలు సందర్భంగా జిల్లాలో రాజమహేంద్రవరం పట్టణం లోని దేవిచౌక్ వద్ద తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలను సంబంధిత అధికారులు మరియు ఉత్సవ కమిటీ వారితో జిల్లా ఎస్పీ డి.నరసింహకిషోర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో దేవి నవరాత్రులను పురస్కరించుకొని ఎక్కడ కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా, ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని, నవరాత్రుల దృష్ట్యా ఎక్కడైనా రికార్డింగ్ డాన్సులు గాని ,అశ్లీలంతో కూడిన నృత్యాలు వేసిన గాని ఆర్గనైజర్లపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడును అని అన్నారు. జిల్లాలో ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో ఈ దసరా ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు.జిల్లాలో జరిగే దసరా వేడుకలు పై ప్రత్యేకంగా నిఘా కొనసాగుతుందని వెల్లడించారు. ఈ పరిశీలనలో జిల్లా ఎస్పీతో పాటుగా డి.ఎస్.పి (సెంట్రల్ జోన్) రమేష్ బాబు,ఇన్స్పెక్టర్ (ఎస్.బి) శ్రీనివాస రావు, ఇన్స్పెక్టర్ (త్రీటౌన్) అప్పారావు, ఇన్స్పెక్టర్ (ట్రాఫిక్) బాలశౌరి ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సీతానగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఘనంగా మండలం స్థాయి చెకుముకి పోటీలు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి పోటీలు ఘనంగా జరిగాయి. ఏడు ప్రభుత్వ పాఠశాలలు, ఐదు ప్రైవేట్ పాఠశాలల నుండి 36 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాల నుండి జిల్లా పరిషత్ హై స్కూల్ రఘుదేవపురం, ప్రైవేట్ స్కూల్ నుంచి హర్షవర్ధన్ స్కూలు విద్యార్థులు గెలుపొందారు. వీరిలో ఒక టీం ప్రభుత్వం స్కూల్ నుండి,ఒక టీం ప్రైవేట్ స్కూల్ నుండి అక్టోబర్ 27 న రాజమహేంద్రవరంలో జరిగే జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అవుతారు. సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను పారద్రోలి విద్యార్థుల లో నూతన ఆవిష్కరణ వైపు నడిపే మార్గదర్శి జనవిజ్ఞాన వేదికని మండలం కన్వీనర్ కన్నూరి సతీష్ బాబు అన్నారు. ఈ కార్యక్రమం కన్నూరి సతీష్ బాబు అధ్యక్షతన జరుగగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.వీరభద్రంరావు, యూ టీ ఎఫ్ ప్రెసిడెంట్ పాపారావు, జె వి వి గౌరవ అధ్యక్షులు డాక్టర్ సత్యం రమేష్ బాబు, ఉపాధ్యాయులు సత్తిబాబు, దుర్గా ప్రసాద్, మోహన్ రావు, డేవిడ్ రాజు, కిషోర్ కుమార్, పీవీబీ కుమార్, పీడీ సుబ్రహ్మణ్యం, శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు

## మోడీ పాలనలో దేశఅభివృద్ధి, ఆర్థిక రంగంలో అభివృద్ధి

- క్షత్రియ బాలసుబ్రమణ్యంసింగ్, యనమల రంగబాబు






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదులో భాగంగా మంగళవారం ఉదయం స్థానిక మోరంపూడి వి.ఎల్ పురం వినాయకుడి గుడి వద్ద సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగంగా చేయడం జరిగింది.స్థానికులు పెద్ద ఎత్తున వచ్చి తమ సభ్యత్వ నమోదును చేయించుకున్నారు. అనంతరం నిర్వాహకులు క్షత్రియ బాలసుబ్రమణ్యంసింగ్ మరియు యనమల రంగబాబు మాట్లాడుతూ దేశంలో మోడీ పాలనలో దేశ అభివృద్ధి, ఆర్థిక రంగం అన్ని వర్గాల ప్రజలకు సమపాలన మెచ్చి అలాగే నగరంలో పార్లమెంట్లో ఎంపీ పురంధేశ్వరి నాయకత్వంలో పెద్ద ఎత్తున శ్రేణులు సభ్యత్వ చేస్తున్నారని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్నారని దానికి ఆకర్షితులై వారు ఓటు వేసిన బూతులో పెద్ద ఎత్తున సభ్యత్వాలు నమోదు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చింతపల్లి సతీష్, లలిత్ కుమార్ జైన్, రౌతు వాసు, కొల్లాపూర్ శ్రీను, పసుపురెడ్డి గోవింద్, ద్వారకా ప్రసాద్, రాజేశ్వరి రమణ, కుమారి భవాని, ఝాన్సీ వేణు, పెద్ద ఎత్తున కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత జీఎంసి బాలయోగి

- ఘనంగా బాలయోగి 73వ జయంతి కార్యక్రమం



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ అభివృద్ధి ప్రదాత స్వర్గీయ గంటి మోహన చంద్ర బాలయోగిని కాకినాడ సిటీ శాసన సభ్యులు వనమాడి కొండబాబు కొనియాడారు. మాజీ లోక్సభ స్పీకర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జిఎంసి బాలయోగి గారి 73 వ జయంతి కాకినాడ సిటీ నియోజకవర్గం యానం రోడ్డు బాలయోగి సెంటర్ నందు బాలయోగి గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ స్వర్గీయ జీఎంసీ బాలయోగి సామాన్య కుటుంబంలో జన్మించి తెలుగుదేశం పార్టీలో అంచులంచులుగా అనేక పదవులు అధిరోహించి పార్టీకి ఎనలేని గుర్తింపును తీసుకువచ్చారని, లోక్ సభ స్పీకర్గా బాలయోగి తూర్పుగోదావరి జిల్లాకు జాతీయ స్థాయి గుర్తింపు తీసుకుతెచ్చి జిల్లా అభివృద్ధి ప్రదాతగా నేటికీ జిల్లా ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి సంక్షేమ సంఘం అధ్యక్షులు బొడ్డు దేవరాజు, సీకోటి అప్పలకొండ, అంబటి చిన్న, గంటి సత్తిబాబు, గొరుసు దుర్గారావు, పసగడుగుల శేషగిరిరావు, బూడి ప్రకాష్, పిర్ల లక్ష్మి ప్రసన్న, పలివెల లక్ష్మి, జాన్ వెస్లీ, తెప్పల రామలింగేశ్వరరావు, ఆయేషా, ఇమాం సాహెబ్, కస్మూర్, గుత్తుల రమణ, ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బిజేపి ఆధ్వర్యంలో నరేంద్రమోదీ జీవిత విశేషాల ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రధాని నరేంద్రమోడీ జన్మదిన సందర్భంగా ఆయన జీవిత విశేషాల ఫోటో ఎగ్జిబిషన్ రాజమండ్రి జిల్లా బీజేపీ అధ్యక్షుడు బొమ్ములదత్తు ఆధ్వర్యంలో స్థానిక నారాయణపురం వాంబే గృహాల వద్ద ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్ ను బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, బీజేపీ నాయకులు మరియు స్థానికులతో కలిసి ప్రారంభించి ఎగ్జిబిషన్ నందు ఏర్పాటు చేసిన నరేంద్రమోదీ బాల్యం నుండి ఇప్పటి వారకూ వారి ప్రస్థానానికే సంభందించిన ఫోటో లను తిలకించారు.ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ జీవిత ప్రస్థానానికి సంభందించిన ఈ ఎగ్జిబిషన్ లో వారి బాల్యం నుండి ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తగా, గుజరాత్ ముఖ్యమంత్రిగా 2014లో దేశ ప్రధాన మంత్రిగా ఈ నాటి వారకూ వారు చేసిన అభివృద్ధి, సంక్షేమాలు, విశ్వ గురువుగా ప్రపంచ ఖ్యాతి పొందినటువంటి అనేక విశేషాల చిత్రాలను ఈ ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేయడం జరిగింది అని, స్థానిక ప్రజలు, విద్యార్థులు తప్పకుండా వారి జీవిత విశేషాలను తెలుసుకోవాలని తెలియజేసారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రేలంగి శ్రీదేవి,రొంగల గోపి శ్రీనివాస్, బేతిరెడ్డి ఆదిత్య ,కాలెపు సత్యసాయి రామ్, కందికొండ రమేష్, మద్దిపాటి రజనీ, నీరుకొండ వీరన్న చౌదరి,పి సూర్యప్రభావతి,కొత్తపల్లి గీత , అధికారి లక్ష్మీ, బండి సత్యప్రసాద్,పి. రవిశంకర్, నందివాడ సత్యనారాయణ, అట్లూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎటపాకలో వెలుగు సిబ్బంది వీడ్కోలు సభ

- నిర్వహించిన మండల సమాఖ్య



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల సమాఖ్య కార్యాలయంలో విధులు నిర్వహించి బదిలీపై వేరొక ప్రాంతానికి వెళ్తున్న వెలుగు సిబ్బందికి మంగళవారం మండల సమాఖ్య సభ్యులు వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎటపాక వెలుగు ఎపిఎం స్వామి, సిసిలు కృష్ణవేణి, నాగేశ్వరరావు, లక్మినారాయణలకు మండల సమాఖ్య పాలక వర్గ సభ్యులు , వివోఏలు పుష్పగుచ్చాలను అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎపీఎం స్వామీ మాట్లాడుతూ వివోఏలు గ్రామ స్థాయిలో అందించిన సేవలు అభినందనీయమన్నారు. ప్రతి ఉద్యోగికి బదిలీ అనేది సర్వసాధారణమని అందు లో భాగంగానే తాము వేరొక ప్రాంతానికి వెళ్తున్నట్లుగా పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో వివోఏలు, మండల సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ గ్రామసభలను విజయవంతం చేయండి

- టిడిపి ఎటపాక మండల అధ్యక్షుడు పుట్టి రమేష్ పిలుపు



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** అక్టోబర్ 2 నుండి జరిగే ఉపాధి హామీ గ్రామసభలకు ప్రతీఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని టిడిపి ఎటపాక మండల అధ్యక్షుడు పుట్టి రమేష్ బాబు పిలుపునిచ్చారు. అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండల పరిధిలోని 21 గ్రామ పంచాయతీలలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం , ఆంధ్రప్రదేశ్ 2025 - 26 సంవత్సరాలకు గాను ప్రతీ గ్రామపంచాయతీలలో మండల , గ్రామస్థాయి సిబ్బంది ద్వారా కొత్త పనులను ఎంపిక చేసి గ్రామసభ ద్వారా ఆమోదం తీసుకొనుటకు, గ్రామస్థాయిలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఈ నెల 2వ తేదీన గ్రామసభలు నిర్వహించి మండల స్థాయి అధికారుల ద్వారా గుర్తించిన పనుల నివేదికలపై అధికారులకు తెలియజేసి పనులు మంజూరు చేయు విధంగా గ్రామస్థాయిలో ప్రజలందరూ, ఉపాధి కూలీలు, మహిళా సంఘ సభ్యులు, కూటమి నాయకులు, గ్రామకమిటీ, క్షేత్రస్థాయి సిబ్బంది, గ్రామసభకు తప్పక హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మండల స్థాయి చెకుముకి సైన్స్ పరీక్షలు ప్రశాంతం : యు.టి.ఎఫ్.





**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి జిల్లా కూనవరం నందు ఆంధ్ర ప్రదేశ్ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ మరియు యు.టి.ఎఫ్ సహకారంతో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు టాలెంట్ పరీక్షలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూనవరంలో నిర్వహించిన యూటీఎఫ్ బృందం. ఈ పరీక్షల్లో జెడ్పీహెచ్ఎస్.మర్రిగూడెం, ఎహెచ్ఎస్. రేపాక, జెడ్పీహెచ్ఎస్ కూనవరం,విజయ సాధన హైస్కూల్, విక్టోరియా మాంటిసోరీ హైస్కూల్ పాల్గొనడం జరిగింది.ఈ టాలెంట్ పరీక్ష లో ప్రైవేట్ విభాగం నుండి విజయ సాధన విద్యార్థులు యన్.సౌజన్య సచిన్, డి.మహతి మొదటి స్థానం సాధించడం జరిగింది.అలాగే ప్రభుత్వ విభాగం నుండి జెడ్పీహెచ్ఎస్ మర్రిగూడెం విద్యార్థులు ఎస్.సమీర, ఎ.అభిషేక్, వి.లావణ్య మండల స్థాయిలో చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షలలో ప్రథమ స్థానంలో గెలుపు పొందడం జరిగింది. ఈ చెకుముకి సైన్స్ సంబరాలు టాలెంట్ పరీక్ష లో మొదటి స్థానం సాధించిన విద్యార్థులందరూ అక్టోబరు 27వ తేదీన జిల్లా స్థాయిలో జరిగే చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షలలో హాజరు కావాల్సి ఉంటుందని, అలాగే ప్రశాంతంగా పరీక్షలు జరగడానికి సహాయ సహకారాలు అందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్పారావు గారికి, పాఠశాల సిబ్బందికి యు.టి.ఎఫ్ కూనవరం మండల కమిటీ తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఉపాధి సామాజిక తనిఖీలో ఫీల్డ్ అసిస్టెంట్ రాజీనామా ..!

## నేడు మండల స్థాయి సామాజిక తనిఖీ

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ఇలా ప్రారంభం అయ్యిందో లేదో తొలి పదిహేను నిమిషాల్లోనే ఆ పథకం పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంటు తన ఉద్యోగ బాధ్యతలకు రాజీనామా చేసేసాడు. సభికులు అందరి సమక్షంలోనే లేచి నిలబడి తన ఆరోగ్యం అంతగా సహకరించని, వ్యక్తిగత కారణాల వల్ల తాను రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించి, తన రాజీనామా పత్రాన్ని పథకం అధికారికి, పథకం ఉపధికారికి కాకుండా సామాజిక తనిఖీ బృందం అధికారులకు అందించాడు. 2005 లో దేశ వ్యాప్తంగా ప్రారంభమైన ఈ ఉపాధి హామీ పథకంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో గతంలో ఇలా ఎప్పుడూ జరిగి ఉండలేదు. రాజీనామా అనంతరం సభ ముందుకు కొనసాగ కుండా అర్ధాంతరంగా ఆగిపోయింది. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలో 14 పంచాయితీల పరిధిలో 1.04.2023 - 31.03.2024 కాలం వ్యవధిలో ఉపాధి హామీ పథకం నిధులతో పంచాయితీ రాజ్ శాఖ, గ్రామీణ రక్షిత తాగు నీరు సరఫరా పథకం, గృహ నిర్మాణ పథకం, సర్వ శిక్షా అభియాన్ పథకంలో 706 పనులను పూర్తి చేసారు. వీటిని సెప్టెంబర్ 18 నుంచి 1 అక్టోబర్ వరకూ 16 విడత క్షేత్ర స్థాయి తనిఖీలను బృందాలు చేపట్టాయి. వీటికి గ్రామ స్థాయి సామాజిక తనిఖీ గ్రామ సభలను నిర్వహించారు. ఇందులో భాగంగానే సోమవారం అచ్చింపేట, శంఖవరం, కొంతంగి, నెల్లిపూడి, మండపం గ్రామాల్లో ప్రజా తనిఖీ గ్రామ సభలను నిర్వహించారు. ఐతే శంఖవరంలోని శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి కల్యాణ మండపంలోని మొదటి అంతస్తులో ఉప సర్పంచ్ చింతంనీడి కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజా తనిఖీ గ్రామ సభలో ఫీల్డ్ అసిస్టెంటు (సీనియర్ మేట్) శీకోలు నాగ సత్యనారాయణ (నాగు) తన రాజీనామా చేశారు. ఈయన తన గ్రామంలో రూ. 1,37,73,975 తో 43 పనులను పూర్తి చేసారు. ఇందులో కూలీల వేతనాలకు రూ. 87,49,307 లను,



మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ. 50,24,668 లను చెల్లించారు. దీనిలో వేతనా చెల్లింపులు రూ. 87,49,307 లపై ప్రస్తుత ప్రజా తనిఖీని నిర్వహించారు. పంచాయతీ గ్రేడ్ 1 కార్యదర్శి శ్రీరామ చంద్ర మూర్తి ఉదయం 11.05 గంటలకు సభను పరిచయం చేసారు. కార్యదర్శి సామాజిక తనిఖీ బృందం స్టేట్ రిసోర్స్ పర్సన్ పి.సింహాద్రి మాట్లాడిన అనంతరం డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ బాబూరావు సామాజిక తనిఖీ నివేదిక అంశాలను సభకు వినిపిస్తూ సీనియర్ మేట్ పై ఎనిమిది అవినీతి ఆరోపణలు ప్రధానంగా తనిఖీ బృందం దృష్టికి వచ్చాయని ప్రకటించారు. అందులో మొదటిది అంబేద్కర్ నగర్ మేట్ అప్పారావు (బాబు) తన కుటుంబానికి 100 పని దినాలు అయిపోడంతో తాను, మిగతా కూలీలతో పనులు చేయించాల్సి ఉన్నందున, అతని పేరున ఉపాధి కూలీ రోజు వారీ మస్తరు నమోదు కాదు గనుక మధ్యేమార్గంగా అదే శ్రమశక్తి సంఘంలోని, ఉపాధి పని మానేసి, ప్రభుత్వ ఉద్యోగం చేసుకుంటున్న పులి మోహన్ పేరున హాజరు వేసి, అతని నుంచి నుంచి బాబు కూలీ సొమ్మును పొందాడనీ, ఇలా తెలిసే బినామీ పేరున హాజరు వేసేందుకు సీనియర్ మేట్ నాగు ఉద్దేశ పూర్వకంగానే సహకరించారని నాగు తొలి అవినీతి ఆరోపణను డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ బాబూరావు గ్రామ ప్రజా వేదికకు చదివి వినిపించారు. ఈ అవినీతి అంశాన్ని బలపరిచే వారూ, వ్యతిరేకించే వారు, తమ సాక్ష్యం, అభిప్రాయాలను చెప్పాల్సిందిగా సభికులను కోరారు. ఎవరూ అందుకు ముందుకు రాలేదు. అయినప్పటికీ నాగు 11.20 గంటలకు తన సీనియర్ మేట్ విధులు ఉద్యోగానికి రాజీనామాను ప్రకటించి, లేఖను డిఆర్పీకి అందించారు. దీంతో మిగతా ఏడు ప్రధాన అవినీతి ఆరోపణలను గాని, మిగతా నివేదిక పూర్తి అంశాలను గానీ ఇక డీఆర్పీ చదివి వినిపించలేదు. దీంతో మిగతా ఏడు ఆరోపణలనూ నాగు స్వచ్ఛందంగా అంగీకరించారో, వ్యతిరేఖించారో బహిరంగంగా స్పష్టం కాలేదు. ఉపాధి కూలీలు గానీ, పథకంలో లబ్ది పొందిన రైతులు గానీ సభకు అంతగా హాజరు కాకపోవడం, ఈ రెండు విభజనలకూ చెందని ప్రజానీకం మాత్రం అత్యధికంగా సభకు హాజరు కావడం, అసలు ఫిర్యాదు దారులు, సాక్షులూ లేక పోడం ఈ సభ ప్రత్యేకత. నాగు రాజీనామాతో సభను అర్ధంతరంగా సామాజిక బృందం ఎందుకు నిలిపి వేసిందో, మిగిలిన అంశాలపై సభను ముందుకు ఎందుకు కొనసాగించ లేదో, ఇంటి వద్ద తనిఖీల్లో బృందానికి ఫిర్యాదు చేసిన కూలీలు మాత్రం సభకు ఎందుకు హాజరు కాలేదో, ఆ ఎనిమిది అవినీతి ఆరోపణలకు సాక్షులుగా ఎవరూ ఎందుకు నిలబడ లేదో, కనీసం ఒక్క రోజు ముందుగా నైనా కాకుండా ఆదివారం రాత్రికి రాత్రి 9 గంటలకు గ్రామ ప్రజా వేదిక చాటింపు పెంచాయతీ వేయడం ఏమిటో, సభికులు అంతా ఒక్క సారిగా ఎందుకు లేచి వెళ్ళి పోయారో తెలియని గందరగోళం పరిస్థితి ఏర్పడింది. ఉపాధి హామీ పథకం అధికారి, ఎంపీడీవో అయిన గరగా శివరామకృష్ణయ్యకు గానీ, ఉపాధి పథకం ఏఈ, ఇంఛార్జి ఏపీఓ. అయిన ఎన్.వీ.వీ.ఎస్. శ్రీనివాసరావు గానీ సాయంత్రం 6.30 గంటల వరకూ నాగు రాజీనామా పత్రం అందలేదని ఈ ఇరువురు అధికారులూ "విశ్వం వాయిస్" విలేకరి జక్కల నాగ సత్యనారాయణకు చరవాణీలో వివరణ ఇచ్చారు. కాగా స్థానిక మండల ప్రజా పరిషత్తు కార్యాలయం ప్రాంగణంలో మంగళవారం ఉదయం 10 గంటలకు మండల స్థాయి సామాజిక తనిఖీ ప్రజా వేదికను నిర్వహించ నున్నట్టు సభలో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్, శంఖవరం గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు మేకల కృష్ణ సభికులను ఉద్దేశించి ప్రసంగించారు.

## కొత్త మద్యం దుకాణాలకు ధరఖాస్తుల స్వీకరణ ప్రారంభం..

- జిల్లా ఎక్సైజ్ అధికారిగా సిహెచ్. లావణ్య వెల్లడి
- జిల్లాలో 125..రాజమండ్రి నగర పరిధిలో 28 మద్యం దుకాణాలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్త మద్యం దుకాణాలకు ధరఖాస్తులు స్వీకరణ ప్రారంభం అయిందని తూర్పుగోదావరి జిల్లా ఎక్సైజ్ అధికారిగా సిహెచ్. లావణ్య వెల్లడించారు. విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడాతూ తూర్పుగోదావరి జిల్లాలో 125, రాజమండ్రి నగర పరిధిలో 28 మద్యం దుకాణాలకు ఉన్నాయన్నారు. ఆన్‌లైన్‌లోనూ.. ఆఫ్‌లైన్‌లో కూడా ధరఖాస్తులు స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. ధరఖాస్తు చేసుకోవడానికి రెండు లక్షల రూపాయలు అని తెలిపారు. రాష్ట్రంలో ఏ జిల్లాకు చెందిన వారైనప్పటీ.. ఏ ప్రాంతంలో మద్యం దుకాణాలకు అయినా ధరఖాస్తు చేసుకునే వెసులు బాటు ఉందన్నారు. ఈ నెల 9 వ తేదీతో ధరఖాస్తుల స్వీకరణ గడువు పూర్తవుతుంది.. 10 వ తేదీన ధరఖాస్తుల పరిశీలన, 11వ తేదీ లాటరీ వేసి దుకాణాలు కేటాయిస్తామన్నారు.

## వివాదాస్పద ఫ్లెక్స్ బోర్డ్ తొలగింపుకు చర్యలు

- అనుమతుల్లేని ఫ్లెక్స్ బోర్డులపై చర్యలు ఉండవా?



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** శ్రీరంగపట్నం గ్రామంలో వైసిపి,ఎన్డిఏ రెండు పార్టీల మధ్య నెలకొన్న ఫ్లెక్స్ వివాదంపై రెండు పార్టీలో కేసులు పెట్టుకున్న విషయం పాఠకులకు విధితమే. మంగళవారం పంచాయతీ, రెవెన్యూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివాదస్పాద ఫ్లెక్స్ బోర్డు తొలగింపుకు చర్యలు చేపట్టారు. వైసిపి నాయకులు వచ్చి మేము ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్స్ బోర్డ్ మేమే తొలగించుకుంటామని చెప్పగా సిబ్బంది వెనుతిరిగారు. అయితే శాశ్వతంగా ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్స్ బోర్డులు పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు? మండలంలో ఆయా గ్రామాల్లో పంచాయతీల అనుమతులేని ఫ్లెక్స్ బోర్డ్ లన్నీ తొలగించాలని, ప్రభుత్వ అధికారులు ఏకపక్ష ధోరణి అవలంబిస్తే అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వారు వాపోతున్నారు. మరి అధికారులు మండల వ్యాప్తంగా ఉన్న ఫ్లెక్స్ బోర్డులపై ఏ చర్యలు తీసుకుంటారో అన్న విషయం ఆసక్తికరంగా మారింది.

## రాష్ట్రం లాజిస్టిక్స్ కేంద్రంగా ఎదగడం, డిజిటల్ సుపరిపాలన సాధించడంపై అవగాహన సదస్సు





**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర విభాగం మరియు రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "రాష్ట్రం తూర్పు తీరాన లాజిస్టిక్స్ కేంద్రంగా ఎదగడం, సుస్థిర ప్రభుత్వం మరియు డిజిటల్ సుపరిపాలన సాధించటం"అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పరిపాలన వ్యవస్థలో కంప్యూటర్స్ ను విరివిరిగా ఉపయోగించటం జరుగుతుందన్నారు. విద్యార్థినీ విద్యార్థులు కూడా కంప్యూటర్ పరిజ్ఞానం పెంపోందించుకొని 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణంద్రప్రదేశ్ గా తీర్చిదిడటంలో భాగస్వామ్యులు కావాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్ మాట్లాడుతూ తూర్పు తీర ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ లాజిస్టిక్స్‌కు కేంద్ర స్థానంగా ఆవిర్భవించే అవకాశం ఉందన్నారు. వాణిజ్య శాస్త్ర విభాగధిపతి జి. హారతి మాట్లాడుతూ 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న సముద్ర తీరాన్ని అభివృద్ధి చేస్తే లాజిస్టిక్స్ పరంగా రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దవచ్చునన్నారు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ఎస్.అప్పనమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ విభాగాలన్ని సమన్వయంతో పని చేయడం వల్ల మెరుగైన ఫలితాలు సాధించవచ్చునని, డిజిటల్ సుపరిపాలన ద్వారా పారదర్శకత, జవాబుదారితనం, అమలు ప్రక్రియల్లో వేగవంతంతో స్వర్ణాంధ్రప్రదేశ్ సాకారమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కాకినాడ భానుగుడి కూడలి వద్ద సనాతన ధర్మ పరిరక్షణ ప్రాయశ్చిత్త దీక్ష కార్యక్రమం



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా కాకినాడ స్థానిక భానుగుడి సెంటర్ కూడలి వద్ద జనసేన పార్టీ కాకినాడ జనరల్ సెక్రటరీ యేలేటి సోనీ ఆధ్వర్యంలో సనాతన ధర్మ పరిరక్షణ ప్రాయశ్చిత్త దీక్ష కార్యక్రమం.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేపట్టిన దీక్ష కు మద్దతుగా ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ హజరౌనారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షుడు మరియు ఎ.పి.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేపట్టిన దీక్ష కు మద్దతుగా ఉదయం నుంచి సాయంత్రం వరకూ కాకినాడ జనసేన నాయకులు వీర మహిళలు అండగా నిలిచారనీ,నిన్నటి రోజున సంత మార్కెట్ లో కనక దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో ఘనంగా దీపాలంకరణ జరిగిందనీ,ఈ రోజు దీక్ష కార్యక్రమం. రేపటి రోజున కాకినాడ పుర వీధుల్లో ఊరేగింపు కూడా జరుగుతుందని కాకినాడ సిటీ ప్రజలు మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నాలని కోరారు.

## కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చెయ్యాలి

- సీఐటీయూ ఉపాధ్యక్షులు బి.పవన్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వివిధ ప్రభుత్వ శాఖలూ, పథకాలు, సంస్థలలోని ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు, టైంస్కెల్, కంటింజెంట్, పార్ట్ టైం,గెస్ట్,పీస్ రేట్,గౌరవ వేతన తదితర నాన్ రెగ్యులర్ ఉద్యోగులకు,పరిశ్రమల్లో పనిచేసే కాంటాక్ట్ ఉద్యుగులకు రెగ్యులర్ ఉద్యోగులలో సమానంగా వేతనాలు, సౌకర్యాలు అమలుచేయాలని,పర్మినెంట్ చెయ్యాలనీ సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట డిమాండ్స్ డే కార్యక్రమంను సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ ఉపాధ్యక్షులు బి.పవన్ మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా ఉద్యోగుల యెడల వారి విధానాలు మారడం లేదనీ అన్నీ ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమిస్తూ హక్కులను కాల రాస్తూ న్నాయని వెంటనే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, టైంకంటింజెంట్, పార్ట టైంమ్, గెస్ట్, పీస్ రేట్, గౌరవ వేతనం తదితర నాన్ రెగ్యులర్ ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగులలో సమానంగా వేతనం, సౌకర్యాలు అమలు చేయాలి, పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి.పూర్ణిమ రాజు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఇచ్చిన హామీ ప్రకారం అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, నేషనల్ హెల్త్ మిషన్, సమగ్ర శిక్ష ఉద్యోగులకు హెచ్.ఆర్. పాలసీ అమలు చేయాలి, పై అందరికీ డి.ఏ. సౌకర్యం కల్పించాలి, పీ.ఎఫ్., ఈ.ఎస్.ఐ., సంక్షేమ పథకాలు, ఆరోగ్య భీమా వర్తింప చేయాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, అందరికీ రెగ్యులర్ ఉద్యోగులలో సమానంగా గ్రాస్ శాలరీ నీ చెల్లించాలని, ప్రతీ నెలా మొదటి వారం లో జీతాలు ఇవ్వాలని, వేతన బకాయలు వెంటనే చెల్లించాలని, 2014 తరువాత జాయిన్ అయిన వారిని మూడు, లేదా ఐదు సంవత్సరాల సర్వీసు ఎప్పుడు పూర్తి ఐతే అప్పుడు రెగ్యులర్ చేసే విధంగా నిర్దిష్ట విధానాన్ని వెంటనే ప్రకటించాలని, వివిధ వైద్య విభాగాల్లో ఉద్యోగులు అందించిన సేవలను పరిగణించి వయోపరిమితి లిచ్చి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి.వై.ఎఫ్. ఐ.నాయకులు వి.రాంబాబు, ప్రజా సంఘాల నాయకులు ఐ.సుబ్రహ్మణ్యం, రైల్వే బాక్స్ బాయ్‌లు నాగేశ్వర రావు, సుదర్శనరావు వివిధ ప్రభుత్వ శాఖల నుండి కార్మికులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఉన్న అన్ని ప్రాంతాల్లో స్వచ్ఛభారత్ దివాస్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలి

- జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా




**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో స్వచ్ఛభారత్ దివాస్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు అక్టోబర్ 02 ముగింపు నేపథ్యంలో మంగళవారం కాకినాడ కలెక్టరేట్ నుంచి జేసీ రాహుల్ మీనా.. క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. అక్టోబర్ 02 బుధవారం చేపట్టాల్సిన కార్యక్రమాలపై జేసీ.. ఎంపీడీవో , మున్సిపల్ కమిషనర్లతో చర్చించారు. పాఠశాలల విద్యార్థుల ను భాగస్వామ్యం చేయాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పారిశుద్ధ్య కార్మికులకు సత్కార కార్యక్రమాలు చేపట్టాలని జేసీ రాహుల్ మీనా.. ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లకు సూచించారు.

**కేంద్ర మంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాటు చేయాలి.. : జేసీ రాహుల్ మీనా**

ఈ నెల 05న కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రి బన్వారీ లాల్ వర్మ(బీ.ఎల్ వర్మ) కాకినాడ జిల్లా ఒక రోజు పర్యటనకు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని జేసీ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జెడ్పీ సీఈవో వీవీవీఎస్.లక్ష్మణరావు, జిల్లా పంచాయతీ అధికారి కె భారతి సౌజన్య, జీజీహెచ్ ఆర్ఎంవో డా అనితా, డిజాయిబుల్ వెల్ఫేర్ ఇన్చార్జి ఏడి పీ.నారాయణ మూర్తి, జెడ్పీ డిప్యూటీ సీఈవో రామ్‌కుమార్, ట్రాన్స్పోర్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మో..రక్షతి..రక్షితః..

- సనాతన ధర్మ పరిరక్షణకు ఐక్యంగా కదులుదాం...
- రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ





**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా కాకినాడ గొడారిగుంట, లక్ష్మి ఆసుపత్రి ఎదురుగా వందలాది వేద పండితులతో "ఓం నమో నారాయణాయ మంత్ర పఠనం" కార్యక్రమం నిర్వహించి సతి సమేతంగా ప్రత్యేక పూజలు చేపట్టిన కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ శ్రీ శ్రీ తిరుమల తిరుపతి పవిత్ర ప్రసాదం (లడ్డు) తయారీలో జరిగిన నెయ్యి అవతకవతల పై 11 రోజుల ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన దీక్షకు సంఘీభావంగా కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ సతి సమేతంగా కాకినాడ గొడారి గుంట, లక్ష్మి ఆసుపత్రి నందు "ఓం నమో నారాయణాయ మంత్ర పఠనం" కార్యక్రమం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్యక్రమానికి వందలాది వేద పండితులు మరియు కలియుగ దైవం శ్రీ శ్రీ తిరుమల తిరుపతి దేవస్థాన వేద పండితులు ప్రత్యేకంగ పాల్గొని ఆశీర్వాదం అందించారు. కార్యక్రమంలో జనసేన, టీడీపీ మరియు బీజేపీ పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, జన సైనికులు, వీర మహిళలు, శ్రేణులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు మరియు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలి

- విద్యార్థి, యువజన సంఘాలు పరిరక్షణ దీక్ష



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** విద్యార్థి, యువజన సంఘాలు ఆధ్వర్యంలో రాజమండ్రి నందం గనిరాజు సెంటర్లో విశాఖ ఉక్కుని ప్రైవేటీకరణ చెయ్యద్దు అని 50 మంది విద్యార్థులతో విశాఖ ఉక్కు పరిరక్షణ దీక్ష ఉదయంనుంచి సాయంత్రం వరకు నిర్వహించారు. మాజీ ఎస్.ఎఫ్.ఐ నాయకులు టి.అరుణ్ పూలదండలు వేసి ఈ దీక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు వై.భాస్కర్, ఎన్.రాజా, పి.డి.ఎస్.యు రాష్ట ప్రధాన కార్యదర్శి ఎస్.కిరణ్ కుమార్, డి.వై.ఎఫ్.ఐ నాయకులు వి.రాంబాబు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరించే విధానాలు కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని, విశాఖ ఉక్కుకి సొంత గనులు కేటాయించాలని, విశాఖ ఉక్కుని సెయిల్ లో విలీనం చేయాలని కోరారు. రాష్ట్రంలో గతంలో ఉన్న వై.ఎస్.ఆర్.సి.పి గాని ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వాలు టీడీపి, జనసేన, బిజెపి విశాఖ ఉక్కు కోసం కనీసం ప్రశ్నించటం లేదని ప్రైవేటీకరణ ఆపడానికి ప్రయత్నం చెయ్యకుండా ఏమి మాట్లాడకపోవటం సిగ్గు చేటు అని అందుకే ఎస్ ఎఫ్ ఐ,డి వై ఎఫ్ ఐ, పిడిఎస్ యూ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి, యువజన సంఘాలు ఈ దీక్షలకు పిలుపు నిచ్చాయని అన్నారు. తక్షణమే వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కి గనులు కేటాయించాలని, సెయిల్ లో విలీనం చెయ్యాలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణకు అడుగులు గనక వేస్తే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి, యువకులను ఐక్యం చేసి ఉద్యమాన్ని మరింత ఉధృతరం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి టి. అరుణ్,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు టి.కె.విశ్వేశ్వరరెడ్డి, ఎన్ఎస్‌యూఐ నాయకులు తారకేశ్, ఎల్ ఐ సి అధ్యక్ష, కార్యదర్శిలు కోదండరావు, సీ.ఐ.టి యూ నాయకులు బి.పవన్, బి.పూర్ణిమ రాజు, కె.ఎస్.వి. రామచంద్రరావు, ఎస్.వెంకటేశ్వరావు, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.బేబీ రాణి, ఎం.గోవర్ధన్ ఈ దీక్ష శిబిరానికి మద్దతు తెలియజేసారు.కాంగ్రెస్ నాయకులు గిడుగు రుద్రరాజు ఫోన్ ద్వారా సంఘీభావం తెలియజేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి.పవన్ ముగింపు ఉపన్యాసంతో దీక్షను ముగించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జ్యోతి, కనక, సాహితి, సురేష్, నాగచైతన్య, శివ, మేఘన, పావని,మధు, చైతు, హేమంత్,పి డి ఎస్ యూ నాయకులు కె.భాను ప్రసాద్,వి,దనేష్,రోహిత్, శివ, సన్ని కుమార్ పాల్గొన్నారు.

